జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php


చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


సంపుటి 4 సంచిక 256 | హైదరాబాద్, జులై 05 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# అటవీ భూముల రక్షణ వర్సెస్ ఆదివాసీల హక్కులు

పీఠముడి గా మారిన
పోడు భూముల సమస్య
గిరిజనులకు, అటవీ అధికారుల మధ్య
యుద్ధాన్ని తలపిస్తున్న గొడవలు
ఆదివాసీల ఆవేశాలకు ఆజ్యం పోస్తున్న
రాజకీయ నాయకుల మాటలు
ఆందోళనలు, పరస్పర దాడులలో
గాయపడుతున్న అధికారులు, కేసుల
పాలవుతున్న గిరిజనులు



**ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూముల సమస్య ఉంది. అలాగే 1/70 భూ సమస్య ఉంది. మరి కొన్ని గిరిజన బిడ్డల సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే బాధ్యత నాది. గిరిజనుల ఆధీనంలో ఉన్న పోడుభూములన్నింటికీ పట్టాలు ఇచ్చే బాధ్యత నాది. జిల్లాలోనే ఒకటి, రెండు రోజులు మకాం వేసి గిరిజనుల సమస్యలన్నీ పరిష్కరిస్తా.**

**గత ఎన్నికల సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉట్నూర్ బహిరంగ సభలో గిరిజనులకు ఇచ్చారు.**

(వెంకటస్వామి కామెర)

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 04, ప్రజా పాలన : ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పోడు భూముల, అటవీ భూములకు సంబంధించిన వివాదాలు నడుస్తున్నాయి. వివాదాల్లో అటవీ అధికారులు, గిరిజనులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా ఇరువర్గాల మధ్య యుద్ధవాతావరణం కొనసాగుతోంది. వివాదాలను పరిష్కరించాల్సిన నాయకులు. గిరిజనుల సమస్యలను ఓటు బ్యాంకుగా మలుచుకోవడం కోసం తూటా లాంటి మాటలతో ఆదివాసీల ఆవేశానికి ఆజ్యం పోస్తున్నారు. దీంతో గిరిజనులు వర్సెస్ అటవీశాఖ అధికారులు అనే రీతిలో ఆందోళనలు మొదలయ్యాయి. 2019లో కాగజ్ నగర్ లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సోదరుడు జడ్పీ వైస్ చైర్మన్ అయిన కోనేరు కృష్ణారావు పోడుభూముల వ్యవహారం లో స్థానిక ప్రజలతో వెళ్లి అటవీ శాఖ మహిళా అధికారి పై దాడి చేశారు. భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలం గుండాలపాడు లో పోడు భూముల్లో సాగు చేయడాన్ని వ్యతిరేకించిన అటవీ అధికారుల పై అక్కడి గిరిజనులు దాడి జరిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని నెన్నెల మండలం కొత్తపల్లి గ్రామం సమీపంలో పోడు వ్యవసాయాన్ని అడ్డుకున్న అటవీ అధికారుల పై కారం పొడి చల్లి రైతులు దాడి చేశారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో అనేకం. తెలంగాణలో పోడు భూముల సమస్య ఇప్పటికీ ఆ పరిష్కృతంగానే ఉంది. ఆదివాసీలకు అటవీ అధికారులకు మధ్య తరచూ గొడవలు తలెత్తుతున్నాయి.

**ఓట్ల పై ఉన్న శ్రద్ధ ఓటర్ల సమస్య పరిష్కారం లో లేదు**

రాజకీయనాయకులు గిరిజనులను ఓట్లుగా మాత్రమే చూస్తున్నారు. దీంతో వారి సమస్య పరిష్కరించడం కోసం చొరవ చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఆదివాసీ గిరిజనులను అక్కున చేర్చుకుంటామని,వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేతలు ఆ తర్వాత గిరిజనులను పట్టించుకోవడం లేదు. అదే విధంగా తూటా లాంటి మాటలతో గిరిజనులను రెచ్చగొట్టి అధికారులపై ఉసిగొల్పి ఆందోళనలకు కారణమౌతూ ప్రజల మద్దతు పొందుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. నిత్యం గిరిజనుల్లో నాయకుడిగా గుర్తింపు పొందడం కోసం సమస్యలు పరిష్కారం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. నాయకుల మాటలకు రెచ్చిపోతున్న అమాయక గిరిజనులు అటవీ అధికారులపై దాడులు చేయడంతో కేసుల పాలవుతూ కోర్టు చుట్టూ తిరుగుతున్నారు.

**ఆదివాసుల హక్కులు గుర్తించాలి**

ఆదివాసీలు వర్సెస్ అటవీ అధికారులు ఇది గత కొన్ని ఏళ్లుగా సాగుతున్న యుద్ధం. ఇప్పుడు రాజకీయ నాయకులు వచ్చి చేరారు. నేతల తూటా లాంటి మాటలతో ఆదివాసీల ఆవేశాల పై పెట్రోల్ పోసి నట్లయ్యి అగ్గి రాజుకుంటోంది. ఈ సమస్యను వీలైనంత త్వరగా పాలకులు పరిష్కరించాలి. (మిగతా 2లో..)



# 57 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్లు

రాజన్న సిరిసిల్ల : వచ్చే నెలలో 57 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం అనంతరం సీఎం మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా వృద్ధాప్య పింఛన్లపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పల్లె ప్రగతి కార్యక్రమం తర్వాత క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించి ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని సీఎం వెల్లడించారు.వృద్ధాప్య పింఛన్‌కు కనీస వయసు అర్హతను 60 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, బోధకాల వ్యాధిగ్రస్తులు, నేత, గీత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రూ.2,116, అదే దివ్యాంగులకు రూ.3,116 ను ప్రభుత్వం పింఛనుగా అందజేస్తుంది.

**రైతు బీమా మాదిరే చేనేత కార్మికులకు బీమా**

గుంట భూమి ఉన్న రైతు చనిపోయినా ఏవిధంగానైతే రూ.5 లక్షలు బీమా అందజేస్తున్నామో అదేవిధంగా చేనేత కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందేలా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని సీఎం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొని మాట్లాడుతూ..రైతు బీమా మాదిరే రాబోయే రెండు మూడు నెలల్లో చేనేత కార్మికులకు కూడా బీమా ప్రకటిస్తామన్నారు. కార్మికుడు చనిపోతే ఆ కుటుంబం బజారున పడకుండా, వాళ్లు ఏకదమ్ పరేషాన్ కాకుండా వాళ్లకొక ఆధారంగా ఉంటుందన్నారు. కొంత ఊరట ఇస్తుందన్నారు.చేనేత విషయంలో, మరమగ్గాల విషయంలో కూడా కొంత డబ్బును కార్పస్ ఫండ్‌గా పెట్టి ప్రభుత్వం ఓ కార్యక్రమం చేపడుతుందన్నారు. అన్ని వృత్తుల మాదిరే చేనేత కార్మికులను కూడా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన చర్యలను సీఎం వివరించారు.

## కరోనాతో మరణించిన ఉద్యోగులకు సహాయం అందిస్తాం:హరీష్‌రావు



హైదరాబాద్,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:సీఎం కేసీఆర్ కాంటాక్ట్ లెక్చరర్స్‌ను త్వరలోనే రెగ్యులరైజ్ చేస్తారని మంత్రి హరీష్‌రావు అన్నారు. కాంటాక్ట్ లెక్చరర్స్‌కు బేసిక్‌పే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించారని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా కాంటాక్ట్ ఉపాధ్యాయులకు పీఆర్సీతో సమానంగా వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. కరోనాతో మరణించిన ఉద్యోగులకు సహాయం అందిస్తామన్నారు.

## గోవధ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి: బండి సంజయ్



హైదరాబాద్,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: ఆవులను కాపాడే ప్రయత్నం చేసిన సంజయ్ అనే యువకుడిని ఎంఐఎం కార్యకర్తలు హత్య చేసేందుకు యత్నించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. హిందువు అని చెప్పుకునే కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. బక్రీద్‌లో అవులను వధిస్తామంటే అడ్డుకుని తీరుతామన్నారు. గోవధ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గాయపడ్డ బజరంగ్‌దళ్ కార్యకర్తను పరామర్శిస్తామన్నారు.

## డీసీసీబీ బ్యాంకులను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి



జనగామ,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:రైతులు ఆర్థికంగా ఎదగాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లో డీసీసీబీ బ్యాంకులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ రోజు మహిళా సంఘాలకు ఐదు కోట్ల రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. వ్యాపారస్తులకు కూడా లక్ష రూపాయల వరకు రుణాలను అందజేస్తామన్నారు. రైతుల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. రైతులు డీసీసీబీ బ్యాంకులను ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

## అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ సొసైటీ ఎర్రబెల్లి గూడెం



మహబూబాద్ జిల్లా,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయం సహకార సంఘాలు ఏర్పడిన దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ చైర్మన్ దేవేందర్ రావు అనారోగ్యంతో ఉండడంవల్ల జెండా ఆవిష్కరణ వైస్ చైర్మన్ ఆకుల యాక లక్ష్మి ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు గారు,ఎంపీటీసీల ఫోరం బత్తిని అనిల్ పిఎసిఎస్ సీఈఓ సుభాష్, డైరెక్టర్స్ కోయ్యడి వెంకటేశ్వర్లు, కోటగిరి రమేష్, గూగుల్ లోతు శ్రీను, బిల్లావత్ బాలు,భూక్య యాకోబ్ గ్రామ రైతులు, పాల్గొన్నారు

## పల్లెల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం తోనే సాధ్యం



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: పల్లె ప్రగతి లో భాగంగా మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్,ఎంపీ మాలోత్ కవిత బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో హరితహారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న టువంటి ప్రతి ఒక్క పని నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసమే అని పలికారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా%శీ%ల కేసీఆర్ యొక్క పాలన ఎన్ని తరాలు అయినా చెరగని అని అన్నారు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా మన ముఖ్యమంత్రి కెసిఆరే అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, రైతు జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ, జెడ్ పి టి సి శ్రీనివాస్,వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ , స్పెషల్ ఆఫీసర్ బాలరాజు, ఎమ్మార్వో సయ్యద్ రఫీ ఉద్దీన్ , ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్ సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య ఉప సర్పంచ్ చిర్ర ఏకాంతం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన సందర్భంగా పాలాభిషేకం జిలుకర యాలాద్రి



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: గౌరవ పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం రోజున దుర్గ భవాని తండాలో దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి ఈ కార్యక్రమంలో బానోత్ భీముడు గుగులోతు మాన్సింగ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## పల్లె ప్రగతి లో బాగంగా పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఓలాద్రి ఉమమల్లారెడ్డి



దంతాల పల్లి మండలం వేములపల్లి,గున్నేపల్లి ,తూర్పుతండా,నిదానపురం పలు గ్రామాలను దంతాలపల్లి ఎంపీపీ వొళాద్రి ఉమామల్లారెడ్డి ,%ఎజూనశీ% సత్యనారాయణ పరిశీలించారు స్మశాన వాటిఖలో చెత్త లేకుండా చేసి మొక్కలను నాటాలని,అన్నరు,పలు నర్సరీ లో మొక్కలను పంపిణి చేసారు అన్నీ గ్రామాల్లో విధ్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అన్నరు,విధ్యుత్ సమస్యలు లేకుండా విధ్యుత్ శాఖ అధికారులు సిబ్బంది చూడాలని లేకుంటే ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తామని అన్నరు పల్లె ప్రగతి కార్యక్రమము లో గ్రామాలు సష్య శామళం కావాలని అన్నారు ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ సమితి కో ఆర్డీనేటర్ మల్లారెడ్డి సఉ ర్పంచు లు వసంత సంజీవ రెడ్డి, గండి వెంకటనారాయణ నారాయనరేశ్,విజయ,సెక్రటరీ కృష్ణ పాల్గొన్నారు.

## 57 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

నూలు గానీ, రసాయనాలు గానీ, రంగులు గానీ 50 శాతం సబ్సిడీతో అందజేస్తున్నట్లు చెప్పారు. అందరి మొఖాల మీద చిరునవ్వులు వికసించే తెలంగాణ కావాలని ఆ దిశగా ముందుకు పురోగమిద్దామని సీఎం అన్నారు.

**సిరిసిల్ల సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్**

జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆదివారం ప్రగతి పర్యటన చేస్తున్నారు. పర్యటనలో భాగంగా సీఎం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సిరిసిల్లలో సకల సౌకర్యాలతో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని కేసీఆర్ ప్రారంభించారు. సర్వమత ప్రార్థనలతో కలెక్టర్ కృష్ణభాస్కర్ కూర్చిలో ఆసీనులయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ సోమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అంతకుక్రితం సీఎం సర్దాపూర్‌లో మార్కెట్‌యార్డును, సిరిసిల్లలో నర్సింగ్ కళాశాలను, మండేపల్లిలో ఐడీటీఆర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమిద్దాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .కొత్తగూడెం .జులై 4. ప్రజా పాలన తెలంగాణ సాయుధ రైతాంగ వీరోచిత పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం, నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా, పటేల్, పట్వారీ దోపిడీదారులకు వ్యతిరేకంగా మహత్తరంగా జరిగిందని అందులో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మాచర్లసత్యం అన్నారు. స్థానిక కొత్తగూడెం ఇఫ్టూ ఆఫీసు లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 75వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ రాజ్యంలో నిజాం నవాబు అరాచకాలకు, అకృత్యాలకు అన్యాయాలకు ,దోపిడీ ,పీడన అణచివేతలకు ,వెట్టిచాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం విరోచితంగా జరిగిందని అన్నారు, వేలాది మంది భూమిశిస్తులకు, ఇంటి పన్నులకు, లేవిగల్లాలకు వ్యతిరేకంగా, దున్నేవాడిదే భూమి నినాదంతో జరిగిందని కొనియాడారు. దొరలు, పటేల్ పట్వారీలు, రైతుల భూములు గుంజుకుని తమ భూముల్లో తమనే కూలీలుగా మార్చుకుని వెట్టి చాకిరీ చేయించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా మహిళలపై, అత్యాచారాలు, హత్యలు దోపిడీలు నిత్యకృత్యమయ్యాయని పటేల్,పట్వారీ వ్యవస్థ, ఫ్యూడల్ వ్యవస్థ, తెలంగాణ సమాజాన్ని భ్రష్టు పట్టిందని దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి నిజాం నవాబు నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసుకున్నారని కొనియాడారు. కడవెండి గ్రామంలో విసునూరు దేశముఖ్ దొరలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో దొడ్డి కొమురయ్య ముందువరుసలో ఉండి దొరలు , దొరసాని గుండాలు తుపాకులతో కాల్పులు జరిపితే అమరుడయ్యాడు అన్నారు, దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ సమాజం ఉన్నంతవరకు చరిత్ర పుటల్లో భద్రంగా ఉంటుందని తెలిపారు .నేడు



రాష్ట్రంలో, దేశంలో కేసీఆర్, మోడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు, రైతు చట్టాలకు, కార్మిక చట్టాలు .పోడు సాగుదారులపై అక్రమ కెసులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు, ప్రజల నడ్డి విరిచే నిత్యావసర ధరలు రోజురోజుకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరిగిపోతున్నాయని దీంతో ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారిపోతుందని, దీనికి కారణమైన పాలకులకు,%ఖజ=% ప్రభుత్వ నిరంకుశ విదానలకు వ్యతిరేఖంగా దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టిడివిజన్ నాయకులు డి.ప్రసాద్ .పార్టి పట్టణ కార్యదర్శి పి.సతీష్ .డివిబి విరభ్రమ చారి,గణేష్ .రాంమ్ చందర్ తదితరులు పాల్గొన్నారు

## న్యూ ఎడ్యుకేషన్ పాలసీ-2020 బలపర్చే ఎపి 172 సర్క్యులర్ ఉపసంహరించుకోండి- ఇండియన్ లేబర్ పార్టీ డిమాండ్




ఆదివారం ఉదయం 11 గంటలకు, గుంటూరు నగరంలో లాడ్జ్ సెంటర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం 2020 ను సమర్ధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్క్యులర్ 172 పూర్తిగా ఒక ఉపసంహరించు కోవడానికి నిరసన ప్రదర్శన ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మద్దు అంకయ్య గారి అధ్యక్షతన జరిగింది.ఈ నిరసన ప్రదర్శనలో ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బేతాళ సుదర్శనం, ఆంధ్ర బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేశ్, భీమసేన సేవాదళ్ అధ్యక్షుడు నల్లపు నీలాంబరం చేతి వృత్తిదారుల అధ్యక్షుడు వీరయ్య రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏఆర్) డి నాగమల్లి రాజు, కుల నిర్మూలన పోరాట సమితి విజయభాస్కర్ పిల్లి శ్యాం ప్రసాద్ ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ కార్యదర్శి, వై శ్యామ్ కుమార్ పాము రవీంద్ర, మరియు ఇతర ప్రజా సంఘాలు సంయుక్తంగా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. దక్షిణాదిన తమిళనాడు, కేరళ రాష్ట్రాలు బీజేపీ ప్రవేశపెట్టిన నూతన విద్యా చట్టాన్ని వ్యతిరేకిస్తూ పూర్తిగా వ్యతిరేకిస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బహుజనుల అభీష్టానికి వ్యతిరేకంగా, పేద విద్యార్థులకు నష్టం కలిగించే చర్యలను వ్యతిరేకించడానికి ప్రజా సంఘాలు సంయుక్తంగా ఈ సామాజిక పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని నిర్ణయించారు. ఊరి బడికి దూరం చేసి పిల్లలను మరో ఊరు నడిపిస్తారా కేవలం ఒక కిలోమీటరు దూరంలోనే ఉండవలసిన స్కూళ్ళను 3,4,5 తరగతులు చదివే చిన్న పిల్లలు రోజూ 3 కి.మీ నుండి 6 కి.మీ దూరంలో వుండే హైస్కూలుకు నడిచి వెళ్లి రాలేరు. అక్కడక్కడా 8,10 కిలో మీటర్ల దూరం ఉంది. ఆదివాసి గ్రామాలలో హైస్కూళ్ళు ఇంకా ఎక్కువ దూరమే ఉంటాయి. సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలన్న రాజ్యాంగ లక్ష్యానికి, 2009 విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ఈ నూతన విధానం ఉందని బేతాళ సుదర్శనం అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం1998 విద్యా సవరణ చట్టం శాసన సభ, శాసన మండలిలో ఏకగ్రీవంగా ఆమోదింపజేసుకొని గౌరవ రాష్ట్రపతి గారికి ఆమోదానికి పంపింది. సంవత్సరంపైగా రాష్ట్రపతి గారి దగ్గర పెండింగ్లో ఉన్న ఈ బిల్లును ఆమోదింపచేసుకొని ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టాల్సిన పరిస్థితి ఉండగా దానికి భిన్నంగా, సర్క్యులర్ 172 ప్రవేశపెట్టి బహుజన విద్యార్థుల యొక్క భవిష్యత్తును ప్రాథమిక స్థాయిలోనే అడ్డు కొనడానికి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ చినవీరభద్రుడు తీవ్రంగా ప్రయత్నం చేసారని పంతగాని రమేష్ చెప్పారు.బిజెపి హిందుత్వ ఎజెండాను వేగంగా, ఏక పక్షంగా దేశం మీద రుద్దుతోంది. తమిళనాడు, కేరళలో అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ అక్కడ నూతన విద్యా విధానంపై ఒకే మాట మీద నిలబడి కేంద్రాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో పోటీ పడి మరీ, అధికార, ప్రతిపక్ష పార్టీలు యూనియన్ లు కేంద్ర విధానాన్ని బలపర్చడం అత్యంత దౌర్భాగ్యం. ప్రాథమిక విద్యా వ్యవస్థపై దాడి చేస్తున్న నూతన విద్యా చట్టాన్ని వ్యతిరేకించాల్సిన పోయి దాన్ని గుడ్డిగా సమర్థించడం చెంచా సంఘాలకు తగదని హెచ్చరిస్తున్నామని డాక్టర్ మద్దు అంకయ్య ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చెప్పారు.

**డాక్టర్ మద్దు అంకయ్య**
**ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు.గుంటూరు.**

## పలు డివిజన్లలో పర్యటించిన కార్పొరేషన్ మేయర్:దుర్గ



బాలాపూర్, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ లలో శుభ్రంగా ఉంచి, మొక్కలు నాటే పర్యావరణాన్ని కాపాడాలని పలు డివిజన్ నాయకులు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ కార్పొరేషన్లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు , మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , రంగారెడ్డి జిల్లా కలెక్టర్ , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ డైరెక్టర్ వాళ్ల ఆదేశానుసారం 12వ 14 వ,15వ ,28 వ, 29వ 40వ,43వ డివిజన్ లలో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమం పలు డివిజన్లో చేపట్టిన ఆదివారం నాడు మున్సిపల్ అధికారులతో కలిసి కార్పొరేషన్ మేయర్ పరీవెక్షంచారు. అనంతరం మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్ మాట్లాడుతూ..... పట్టణ ప్రగతి కార్యక్రమం విజయవంతం చేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని, డివిజనల్ లో చెత్త చెదారం లేకుండా చూసుకునే బాధ్యత వారి వారి డివిజన్ల కార్పొరేటర్ పైన ఉందని, అన్ని కాలనీలలో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమం విజయవంతం చేయాలని కాలనీవాసులు ప్రజలు అందరూ సహకరించాలని, కార్పొరేషన్ పచ్చదనం పరిరక్షణ గా ఉండాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు,మున్సిపల్ అధికారులు, కార్పొరేషన్ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, కరుణానిధి, దుర్గ దీప్ లాల్ చౌవాన్, జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, నీలా రవి నాయక్, గడ్డమీది రేఖ లక్ష్మణ్, గజ్జల రామ్ చందర్, కాలనీవాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల రక్షణ వర్సెస్ ఆదివాసీల హక్కులు

(మొదటి పేజీ తరువాయి)

అడవుల్లోని చెట్లను అడవి జంతువులను రక్షించడానికి చట్టాలు వచ్చాయి. కానీ అడవే ఆధారం గా జీవించే గిరిజనులకు సంబంధించిన నిర్ణయాలు రాకపోవడం దురదృష్టం. 2006లో వచ్చిన అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు న్యాయం చేయాల్సి ఉంది. గిరిజనులకు అటవీ హక్కుల పై అవగాహన లేకపోవడం, వారి తరుపున నిలబడి న్యాయం అందించే వారు లేకపోవడం ఈ సమస్య జటిలం అవుతుంది. ఇందుకు ఐటీడీఏ ద్వారా న్యాయ సలహా అందించడానికి కృషి చేయాలి. దేశంలోని మొత్తం గిరిజన జనాభాలో 40 లక్షల మంది రక్షిత అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దేశంలో సుమారు 500 వైల్డ్ లైఫ్ శాంక్చ్యురీలు, 90 జాతీయ పార్కులు ఉన్నాయి. ఇది భారతదేశ మొత్తం విస్తీర్ణంలో సుమారు 5 శాతం ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి.

అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం 2005 డిసెంబర్ 13కి పూర్వం నుంచి అడవిలో నివిసిస్తున్న గిరిజనులకు వారి అనుభవంలో ఉన్న భూమిలో నివసించే హక్కుఉంటుంది. అడవుల్లోని ఇతర సంప్రదాయ తెగలు ఎవరైనా నివాసం ఉంటే వారు 2005 డిసెంబరు 13కి పూర్వం నుంచి మూడు తరాలు అక్కడ నివసిస్తున్నట్లు ఆధారాలు చూపించాలి. అప్పుడే వారి ఆక్రమణలో ఉన్న అటవీ భూమిపై వారికి హక్కు ఉంటుంది. ఇక్కడ తరం అంటే చట్టంలో 25 ఏళ్లుగా తీసుకున్నారు. అంటే.. 2005 డిసెంబరు 13కి ముందు 75 ఏళ్లుగా అక్కడ నివసిస్తున్నవారై ఉండాలి. ఏదేమైనా పాలకులు గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలి. లేకుంటే గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పల్లెప్రగతి ద్వారా గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకుందాం సర్పంచ్ శ్రావణ్ కుమార్



పాలేరు జూలై 4 ప్రజా పాలన ప్రతినిధి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని ఆ చర్ల గూడెం గ్రామంలో చేపట్టిన 4వ, విడత పల్లే ప్రగతి పనులను శరవేగంతో ప్రతి వీధి శుభ్రంగా చేయిస్తున్న సర్పంచ్ రేగూరి శ్రావణ్ కుమార్, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెప్రగతిలో గ్రామాలన్ని శుభ్రంగా చేయడంశుభ్రంగా ఉండటమే కాకుండా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని సర్పంచ్ తెలియజేశారు రహదారికి ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించా. ఉపసర్పంచ్ కార్యదర్శి తదితరులు పాల్గోన్నారు.

## పట్టణ ప్రగతి 4వ రోజులో భాగంగా మొక్కలు నాటిన చైర్ పర్సన్



బొల్లారం మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతి 4వరోజు దళిత సాధికారిత పథకంలో భాగంగా 12వ వార్డు గాంధీనగర్ లో పర్యటించిన చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, హరితహారంలో భాగంగా వార్డు కౌన్సిలర్ బాలమణి,మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్,ఆర్ ఓ శ్రీధర్ తో కలసి మస్జీద్ ముందు మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో ,ఏ ఈ, డి ఈ లు కిష్టన్న, వనజ, విద్యుత్ ఏ ఈ శ్రీనివాస్,ఎక్స్ ఎంపీటీసీ రత్నం, పర్యావరణ ఇంజినీర్ సాయికిరణ్ రెడ్డి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్,వార్డ్ ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి లో భాగంగా శ్రమదానం



జిన్నారం మండలంలోని వావిలాల గ్రామంలో నాలుగో విడత పల్లె ప్రగతిలో భాగంగా గ్రామంలో శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో జిన్నారం మండల ఎంపిపి రవీందర్ గౌడ్ స్థానిక సర్పంచ్ సుశాంతి నవనీత్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన శ్రమదానంలో రహదారులు, పరిసరాల పరిశుభ్రత తదితర కార్యక్రమలు నిర్వహించి, గ్రామంలో ఏలాంటి చెత్తాచెదారం లేకుండా రహదారులన్నీ వీధులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలోనీ ప్రజలందరూ పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశామన్నారు. అలాగే వావిలాల గ్రామంలో ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటాలని ఎంపీపీ సూచించారు. జిన్నారం మండలంలో వావిలాల గ్రామం ఆదర్శ గ్రామంగా మొదటి వరుసలో ఉండాలని ఎంపీపీ గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవనీత్ రెడ్డి వార్డు సభ్యులు లు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడం అసమంజసం:మాజీ మున్సిపల్ చైర్మన్



యాదాద్రి భువనగిరి జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:ఆదివారం పట్టణంలో ముందస్తు సమాచారం లేకుండా దళిత సంఘాల నాయకులను ప్రివెన్షన్ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం పోలీసులే లాకప్ డెత్ చేస్తారు.ప్రశ్నించిన ప్రజా సంఘాల నేతలు అరెస్ట్ చేయడం విడ్డూరం బర్రె జహంగీర్ భువనగిరి పట్టణంలో దళిత సంఘాల నాయకులను మధ్య రాత్రి నుండి సుమారు మూడు గంటల ప్రాంతంలో దళిత సంఘాల నాయకులు ఇండ్లలోకి పోలీసులు అక్రమంగా చొరబడి డోర్లు తీయాలని భయభ్రాంతులకు గురి చేసి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య గార్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో తరలించడం ఎంత వరకు సమంజసమని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ పోలీసులే దళితులను లాకప్ డెత్ చేస్తారు.అక్రమ అరెస్టులు చేసి విశేషంగా దళిత నాయకులపై లాఠీలతో ఇష్టమొచ్చినట్టుగా కొట్టి ఇదేంది అన్నట్టు ప్రశ్నించిన వారిని అర్ధరాత్రి సమయంలో ముందస్తు సమాచారం లేకుండా ప్రివెన్షన్ అరెస్టులు అక్రమ అరెస్టులు చేసి గంటల కొద్ది గా పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న పోలీసులకు రానున్న రోజుల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో సరైన బుద్ధి చెప్తామని అన్నారు.

## స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు



బాలాపూర్, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: భావితరాల వారికి స్వామి వివేకానంద సూక్తులు,సామెతలు ప్రసంగానికి స్ఫూర్తి గా హిందుత్వాని ప్రపంచంలో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా తెలిపారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి నేతలతో పాటు కలిసి, బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... స్వామి వివేకానంద 1863 సంవత్సరంలో జూలై 4న జన్మించి, 1902 సం.. వరకు, ప్రపంచంలో భారతదేశ హిందుత్వాన్ని ముక్తకంఠంతో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిని కొనియాడారు. ఆయన సూక్తులు గానీ, సామెతలు గాని, భావితరాలవారికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దేశ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని ఆయన ఆశయాలు ముఖ్యంగా యువతకు ఎంతో ఆదర్శం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు. పసునూరి బిక్షపతి చారి. ముత్తంగి కరుణానిధి. మీర్ పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్. ఓ బి సి అధ్యక్షుడు తుమ్మల రమేష్. ఉపాధ్యక్షులు గోపీనాథ్ చారి. శ్యామ్ సుందర్. సత్తయ్య. పాండు మల్లికార్జున్. బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ కుటుంబ సభ్యులతో సమయం కేటాయించిన రేవంత్ రెడ్డి



బెల్లంపల్లి జూలై 4 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన రేవంత్ రెడ్డి మా స్వగృహానికి విచ్చేసి మా కుటుంబ సభ్యులతో సమయం గడిపినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం నాడు మాజీ మంత్రి వినోద్ మాట్లాడుతూ పి సి సి అధ్యక్షులుగా నియ మితులైన రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనూ బెల్లంపల్లి నియోజకవర్గంలోను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అంశాలపై చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఈ నెల 7న మాదిగల స్వాతంత్ర దినోత్సవం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04(ప్రజా పాలన): ఈనెల7 న మాదిగల స్వాతంత్ర దినోత్సవం, అదే రోజు మాదిగల ఆరాధ్యదైవం, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు కావడం గొప్ప విశేషమని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ ఆదివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జూలై 7న గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి, కృష్ణన్న పుట్టినరోజు వేడుకలు పండగ వాతావరణాన్ని తలపించేలా, ర్యాలీలతో, సభలతో మాదిగల స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. మన దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చిన మాదిగలకు స్వేచ్ఛా స్వాతంత్రం, ఆత్మ గౌరవం, లేకుండా పోయిందని, రాజ్యాంగబద్ధంగా కులం అనే గౌరవ పదాన్ని కల్పించిన కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గు, బిడియం, మొహమాటం, ఆత్మవంచన ఉండేదన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, అంటూ మనల్ని అంటరాని వారిగా చిత్రీకరించి, ఊరికి దూరంగా పెట్టి, బానిసలుగా చూశారన్నార. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 మంది వ్యవస్థాపక సభ్యులతో మాదిగ దండోరా పేరుతో మొదలైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గా చెంది హక్కులు ఆత్మగౌరవంతో పాటు రాజ్యాధికారం వైపు అడుగులు వేసి ముందుకు పోయా మన్నారు. మన ఐక్యతను సమాజం ముందు చూపించాలంటే మాదిగల స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో గృహ నిర్మాణం

### శతాబ్ది టౌన్ షిప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ జూలై 04 ప్రజాపాలన బ్యూరో : స్వచ్ఛమైన ఔషధ మొక్కల వాతావరణంలో గృహాలు నిర్మించడం ఆరోగ్యాని శుభదాయకమని శతాబ్ది టౌన్ షిప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరి పల్లి సమీపంలో సిల్వర్ స్పేస్ ది స్మార్ట్ సిటీ వెంచర్ వివరాల గురించి విలేఖరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరసమైన ధరలకు సిల్వర్ స్పేస్ లో ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 23 ఎకరాలలో 277 ప్లాట్లు ఏర్పాటు చేయనైనదన్నారు. 147 గజాల ప్లాటు నుండి 275 గజాల వరకు ప్లాట్లు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. డిటిసిపికి అనుగుణంగా ప్లాట్లు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతగిరి కా హవా లాఖో మరీజోంకా దవా వాతావరణంలో స్వంత ఇంటిని నిర్మించుకుంటే ఏ ఆరోగ్య సమస్యలు దరిదిపుల్లోకి రావని భరోసా కల్పించారు. వెంచర్ చుట్టుపక్కల లైఫ్ విశ్వవిద్యాలయం, రైల్వే జంక్షన్, రవాణా వ్యవస్థ, ఆకర్షణీయమైన దేవస్థానాలు, ప్రశాంత వాతావరణం ఉన్నదని కొనియాడారు. ఆసక్తిగల కొనుగోలుదారులు వెంచర్ కు వచ్చి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు క్రిష్ణ, వేణుమాధవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



గుమ్మడిదల మండలంలోని అనంతరం, కానుకుంట, వీరరెడ్డిపల్లి,కొత్తపల్లి,నల్లవల్లి,మాంబాపూర్ తదితర గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు మరియు సిబ్బందికి అక్షయ పాత్రవారి సహకారంతో మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, కార్యదర్శిలు,ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి ప్రధాత దొడ్డి కొమురయ్య 75 వ వర్ధంతి



పరిగి 4 జులై పరిపాలన ప్రతినిధి: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య పోరాటం అజారామరం అని కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వార్ల ఆంజనేయులు, పరిగి నియోజకవర్గ అధ్యక్షులు సురేష్ మండల అధ్యక్షుడు ఎల్లయొల్ల మల్లేశం అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఆదివారం దొడ్డి కొమురయ్య 75 వ వర్ధంతి నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రజాకార్ల నుంచి తెలంగాణ జాతి విముక్తి కి వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి అక్రమాలు, అకృత్యాలను ఎదిరించిన మహానుభావుడాని కొనియాడారు. ప్రభుత్వం ఏటా ఆయన జయంతి, వర్ధంతిని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు కుర్వ లక్ష్మన్ సీనియర్ నాయకులు నర్సిములు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, నాయకులు ఆర్ మల్లేష్, దస్తప్ప, అంజయ్య పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ మాటూరు




జులై 4 హైదరాబాద్ ప్రజాపాలన : చాప కింద నీరులా సందెపల్లి క్రాంతికుమార్ మాఫియా దందా ఒక్కసారి వెలుగులోకి వచ్చింది. కొంతమంది మిత్రులతో జట్టుగా ఏర్పడి హైదరాబాద్ ను అడ్డాగచేసుకొని నయా దందాలు, బెధిరింపులు, భూకబ్జాలు ఇలా ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. యాదాద్రి- భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామానికి చెందిన సందెపల్లి క్రాంతికుమార్, సందెపల్లి సింహార్దిని పలు నేరారోపణలకింద అరెస్టు చేశారనే వార్త తెలియడంతో మాటూరు గ్రామం ఒక్క సారి ఉలిక్కి పడ్డది.ఎంతో ప్రశాంతంగా ఉండే మాటూరు గ్రామం ఒక్కసారిగా ఇలా వార్తలోకి వచ్చినది. మాటూరు గ్రామం ఇపుడు మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఈ మాఫియా వలలో పడి మోసపోయిన వారెందరో ఉన్నారని చుట్టుపక్క గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. వీరి కార్యకలాపాలు ఒక్కక్కటిగా పోలీసులు వెలుగులోకి తీస్తారని బాధితులు ఆశిస్తున్నారు.



## మొక్కలు నాటి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసిన కౌన్సిలర్

బెల్లంపల్లి జూలై 4 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చేపట్టిన మూడో విడత కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు ఒకటో వార్డు లో చెట్లు నాటి మంచినీటి సరఫరా చేసి ఓవర్ హెడ్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో క్లీన్ చేయించినట్లు కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ తెలిపారు. కార్యక్రమాల అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో జరుగు తున్నట్లు ఒకటో వార్డు లో కూడా దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ జక్కులశ్వేత శ్రీధర్ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే మూడవ రోజు కార్యక్రమంలో మొక్కలు నాటి ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి మంచినీటి సరఫరా వాటర్ బ్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ తో పరిశుభ్రత చేయించామని తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు ప్రత్యేక అధికారులు స్వామి, రాజేశ్వరి వార్డు జేఏసీ కమిటీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలో మూడవ విడత హరితహారం

బెల్లంపల్లి పట్టణంలో చేపట్టిన మూడవ విడత హరితహారం కార్యక్రమం లో భాగంగా ఒకటో వార్డు కౌన్సిల్ సభ్యులు సూరంసంగీత బానేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి మున్సిపల్ సిబ్బంది చే మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేసినారు, పట్టణంలోని అన్ని వార్డులలో గల మంచినీటి ట్యాంకులను కూడా మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ అధికారులకు కౌన్సిల్ సభ్యులకు ఆదేశాలు జారీ చేసిన గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీధర్ గారు ఈ కార్యక్రమంలో అధికారులు స్వామి ప్రత్యేక అధికారి రాజేశ్వరీ, వార్డు సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిర లో లోఘనంగా కాశయ్యగారి సంతాప సభ



"మధిర ప్రజాపాలన ప్రతినిధి నాలుగో తేదీ మున్సిపాలిటీకాశయ్య గొప్ప దేశ భక్తుడు, ఉన్నత విలువలు గల రాజకీయ వేత్త, వారి మరణం సమాజానికి తీరని లోటు" అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతమధిర రిక్రియేషన్ క్లబ్ లో ఏర్పాటు చేయబడిన సంతాప సభలో, వారి సేవలను, ఔన్నత్యాన్ని కొని యాడారు.కాశయ్య గారి సన్నిహితులు, పుతుంబాక కృష్ణ ప్రసాద్, కాలం వీరభద్రరావు, పారుపల్లి వెంకటేశ్వరరావు వగైరాలు ఏర్పాటు చేసిన ఈ సంతాప సభకు, మాధవరపు నాగేశ్వరరావు నిర్వాహకులు గా వ్యవహరించుటయే కాక, వివిధ కార్యక్రమాల్లో, లోగా కాశయ్య గారు పాల్గొన్న, చక్కని ఛాయాచిత్ర ప్రదర్శనతో, ఆహ్లాద పరిచారు.ఈ సభలో, రంగిసెట్టి కోటేశ్వర రావు, చిత్తారు నాగేశ్వరరావు, బొమ్మెర రామమూర్తి, డాక్టర్ రామనాథం, మల్లు నందిని, కట్టా గాంధీ, దుగ్గినెని రామనాథం, జమలాపురం గోపాలకిషన్రావు, బాబ్ల, చెరుకూరి నాగార్జున, గడ్డం శ్రీనివాసరావు, కరివేద వెంకటేశ్వరరావు, అంజన్ బాబు, యిరుకుళ్ళ నరసింహారావు మరియు గురుదక్షిణ ఫౌండేషన్ బాధ్యులు చావా సత్యనారాయణ ప్రసాద్, ఎం.సత్యనారాయణ, రామకృష్ణ, దుగ్గినేని శ్రీనివాసరావు, చంద్రశేఖర్ గార్లు మరియు యితర అభిమానులు పాల్గొని ప్రసంగించారు. సభానంతరం, ఆహూతులకు, కాకతీయ కమ్మ సేవా సంఘం వారు భోజనాలు ఏర్పాటుచేశారు.

## కార్పొరేషన్లోని సమస్యల పరిష్కారానికి కృషి:మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, జూలై4 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేయర్ సామల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్లో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ బాలయ్య మేయర్ సామల బుచ్చి రెడ్డికి వినతి పత్రం అందజేశారు.అనంతరం డివిజన్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతరబోయిన మహేశ్వరి, కొత్త శ్రీవిద్య, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు వెల్లంకి శ్రీనివాస్ రావు, కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 05, జులై 2021


## పొంచి వున్న పర్యావరణ ముప్పు !

వాతావరణ మార్పుల కారణంగా చోటుచేసుకుంటున్న పరిణామాల పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వాతావరణ న్యాయం (క్లైమేట్ జస్టిస్)లో భారతదేశం నాయకత్వ స్థాయికి ఎదుగుతోందని అన్నారు. ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసిన కాసేపటికే వాతావరణ మార్పుల వల్ల ప్రపంచంలోనే అత్యధికంగా ప్రభావితమైన ఏడవ దేశంగా భారతదేశం నిలిచినట్టు మరో ప్రకటన వెలువడింది. దేశం పర్యావరణ విపత్తు లోకి అడుగు పెడుతోందని వాతావరణ మార్పులపై అధ్యయనం చేసే ఓ అత్యున్నత సంస్థ హెచ్చరించింది. గిరిజనులతో పాటు, వివిధ స్థానిక తెగల సమస్యలపై గళమెత్తే ప్రజాతంత్ర వాదులను, పర్యావరణ ఉద్యమకారులను మోడీ ప్రభుత్వం జైళ్లలో నిర్బంధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో మైనింగ్ సంస్కరణల్లో భాగంగా పర్యావరణ చట్టాల్లో పేర్కొన్న రక్షణ నిబంధనలకు తూట్లు పొడిచే కార్యక్రమాన్నీ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదే ప్రారంభించింది. ఇక మోడీ ఘనంగా చెప్పుకున్న 'క్లైమేట్ జస్టిస్' దేశంలో ఏ మేరకు అమలు జరుగుతోంది? ప్రభుత్వ విధానాలు, ప్రాజెక్టుల కారణంగా తలెత్తే పర్యావరణ సమస్యలు, వాతావరణ మార్పులకు బాధితులుగా మారే ప్రజానీకానికి ఏ మాత్రం న్యాయం జరుగుతోంది. వారి జీవనోపాధి, సహజ జీవన శైలి దెబ్బ తినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా? నిజానికి, పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న రోజు కూడా కేంద్ర ప్రభుత్వం పర్యావరణ చట్టాలను నీరుగార్చే పనిలో నిమగ్నమైంది. 1972 నాటి వన్య ప్రాణుల రక్షణ చట్టంలో కూడా మార్పులు తీసుకు రావడానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సిద్ధమౌతోంది. పర్యావరణ పరంగా కీలకమైన ప్రాంతాల్లోనూ మౌలికవనరుల ప్రాజెక్టులు, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా ఈ కసరత్తు జరుగుతుండటం గమనార్హం. అంతేకాదు, అటవీ పరిరక్షణ చట్టాల్లోనూ మార్పులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పటికే ఆ దిశగా అనేక చర్యలను ప్రతిపాదించింది. ఈ ఏడాది మార్చిలో కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ 'ప్రాజెక్టులకు సూత్రబద్ధమైన అనుమతి లభించిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు అదనపు నిబంధనలను చేర్చవు' అని ప్రకటించింది. దీని అర్థం ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టుల కోసం ఒకసారి అనుమతులు పొందితే ఇక అధికార యంత్రాంగం జోక్యం చేసుకోదని, వారికి సర్వహక్కులు దఖలు పడతాయని చెప్పడమే! దీని ప్రభావం నేరుగా గిరిజన సమూహాల మీదా, వారి అటవీ హక్కుల మీదా పడుతుంది. దేశంలో 60 శాతం అటవీభూమి 187 గిరిజన జిల్లాల్లో విస్తరించి ఉంది. ఆ ప్రాంతాలకు చెందిన ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే ఇంత కీలకమైన నిర్ణయాన్ని తీసుకునే ముందు కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా కూడా స్థానిక ప్రజల ప్రతినిధులతోనూ, వారి సంఘాలతోనూ, ప్రతినిధులతోనూ చర్చించలేదు. ఫలితంగా రాబోయే రోజుల్లో ఇది సామాజిక అసంతృప్తికి కారణం కానుంది. 'మైన్స్ అండ్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం-1957' లో కూడా కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులు చేస్తోంది. మైనింగ్ రంగంలోని కార్పొరేట్ శక్తులు ఈ మార్పులకోసం కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఆ రంగానికి సంబంధించి ఈ మార్పులు అత్యంత ముఖ్యమైన సంస్కరణగా అధికారులు చెబుతున్నారు. త్వరలో జరిగే పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లు ముసాయిదాను ప్రవేశపెట్టనున్నారు. మైనింగ్ రంగంలో ప్రతిపాదించిన సంస్కరణలు పర్యావరణ ఉద్యమకారుల నుండి తీవ్ర స్థాయిలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. క్యాపిటివ్-నాన్ క్యాపిటివ్ గనుల మధ్య ప్రస్తుతం ఉన్న తేడాను తొలగించడంతో పాటు ప్రభుత్వ సంస్థల పరిధిలో ఉన్న బ్లాకులను ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించడం వంటి కార్పొరేట్లకు లబ్ధి చేసే సంస్కరణలు వీటిలో ఉండటమే దీనికి కారణం. స్టాంపు డ్యూటీని ఖనిజాల విలువ ఆధారంగా ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తు న్నాయి. ఒకసారి ఈ సంస్కరణలు అమలు లోకి వచ్చిన తరువాత ఖనిజాల విలువ ఆధారంగా కాకుండా భూమి కింద గని విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని స్టాంపు డ్యూటీని నిర్ణయించాల్సి వస్తుది. ఇది రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయంపై గణనీయంగా ప్రభావం చూపనుంది. బొగ్గు లోని బూడిద పరిమాణంపై ఇప్పటి వరకు ఉన్న ఆంక్షలను కూడా కేంద్రం తొలగించనుంది. దీంతో కాలుష్య కారకమైన చౌక బొగ్గు మార్కెట్‌ను ముంచెత్తనుంది. నాణ్యతకు సంబంధించిన ఈ కీలక నిబంధ నను తొలగించడంతో అనేక చోట్ల మైనింగ్ కార్యక్రమాలు ప్రారంభమై పెద్ద ఎత్తున పర్యావరణ సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. అండమాన్-నికోబార్, లక్షద్వీప్ అభివృద్ధి పేరిట మోడీ ప్రభుత్వం చేపట్టనున్న సంస్కరణల పట్ల పర్యావరణ నిపుణులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. ఈ దీవుల్లోని ప్రకృతి సంపదను పూర్తిగా నాశనం చేసే విధంగా ఈ చర్యలు ఉన్నాయి. పెట్టుబడిదారీ, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం కారణంగా దేశ పర్యావరణం, సహజ వనరుల మనుగడ ఇప్పటికే ప్రశ్నార్థకంగా మారింది. పర్యావరణ న్యాయం కోసం పోరాడుతున్న వారి గొంతులు నొక్కబడుతున్నాయి. పాత నీటి వనరులను పునరుద్ధరించడం, సహజ అడవుల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పర్చడం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవాలన్నది ఈ ఏటి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందేశం. ఈ లక్ష్య సాధనకు స్థానిక పౌర సమాజాలను ఎక్కడికక్కడ కలు పుకుని పోవాల్సి ఉండగా, వారిని విస్మరించడం, వారి అభిప్రాయాలకు ఏ మాత్రం విలువ ఇవ్వకపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. మరోవైపు కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్‌జడ్) నిబంధనలను పూర్తి స్థాయిలో సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరిచింది. ఈ నిబంధనలను మార్చివేయాలని పలు కార్పొరేట్ సంస్థలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తీర ప్రాంత రక్షణ, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను ఇప్పటి వరకు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్ (2011) ఆధారంగా నిర్ణయిస్తున్నారు. సిఆర్‌జడ్ కిందకు వచ్చే ప్రాంతాలు, అక్కడ అనుమతించడానికి వీలయ్యే అభివృద్ధి కార్యక్రమాలను ఈ నోటిషికేషన్‌లో నిర్ధారించారు. ముంబయి మహానగర కార్పొరేషన్ రూ. 14 వేల కోట్లతో చేపట్టిన రింగ్‌రోడ్డు నిర్మాణం ఇక్కడ ప్రస్తావించాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును నీరుగార్చేలా, ప్రైవేటు వాహనాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. దానితో పాటు అరేబియా సముద్రాన్ని ఆనుకుని, సముద్రం నుండి బయటపడిన భూభాగాన్ని కూడా వాడుకుంటూ ఈ నిర్మాణం సాగనుంది. నిజానికి ఈ ప్రాంతం అరుదైన మొక్కలకు వేదికగా ఉంది. వీటిని ఆధారంగా చేసుకుని మత్స్య సంపద కూడా ఇక్కడ బాగా పెరుగుతుంది. దీనితో పాటు సముద్ర ప్రాంతంలో నివసించే స్థానిక తెగలు కొన్ని తమ జీవనాధారం కోసం ఈ ప్రాంతంపైనే ఆధారపడతాయి. రోడ్డు నిర్మాణంతో ఈ జీవ చక్రం అంతా దెబ్బ తినే ప్రమాదముంది. ఇటువంటి ఉదాహరణలు దేశ వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. వాతావరణ న్యాయం (క్లైమేట్ జస్టిస్)ను సాధిస్తున్నట్టుగా ఈ చర్యలనే మోడీ ప్రభుత్వం చెప్పుకోవచ్చుగాక. ఆచరణలో జరగుతున్నది అభివృద్ధి పేరుతో పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలను భారీ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కార్పొరేట్లకు పంచి పెట్టడం! ఒక్కసారి కార్పొరేట్ల పెత్తనం స్థిరపడిన తరువాత జరిగేది పర్యావరణ విధ్వంసం...భావి తరాల నిర్మూలన మాత్రమే!

# దళిత యువతకు ఆదర్శం.. రాం విలాస్ పాశ్వాన్


**నేడు (5, జులై) రాం విలాస్ పాశ్వాన్ 75వ జన్మదినం సందర్భంగా..**

## దేశానికి, బహుజనులకు, తెలంగాణకు చేసిన సేవలు ఒక పరిచయం




దేశంలో అట్టడుగు వర్గాలకు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు నిలిచి పెద్ద దిక్కుగా వ్యవహరించిన దివంగత రాం విలాస్ పాశ్వాన్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా విశేష కృషి చేశారనేది జగమెరిగిన సత్యం. అందుకు తగ్గ కృతజ్ఞతలు వారికి తెలియ చేయడంలో తెలంగాణ ప్రజలు నాయకులు వెనుకబడ్డారనేది కూడా సత్యమే. వెనకబడిన వర్గాల కోసం, వెనుకబడిన ప్రాంతాల కోసం విద్యార్థి దశ నుంచే మద్దతివ్వడం, వారి అభివృద్ధికి కృషి చేయడం రాం విలాస్ పాశ్వాన్ గారికి వెన్నతో పెట్టిన విద్య. దళితుల ఆశాజ్యోతిగా పేరు పొందిన రామ్ విలాస్ పాశ్వాన్ యువ రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. భారత రాజ్యాంగం లో డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం సిద్ధించి అట్టడుగు వర్గాల దళితులకు సముచిత న్యాయం జరుగుతుందని గ్రహించి తెలంగాణ ఉద్యమానికి మొదటినుంచి మద్దతు ఇచ్చారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన తన లోక్ జనశక్తి పార్టీ ర్యాలీ ద్వారా జాతీయ స్థాయిలో తెలంగాణ ఉద్యమాన్ని పరిచయం చేశారు. అట్టి ర్యాలీ, బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం నుండి ఉద్యమకారులు కార్ల ర్యాలీ తో తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సమితి హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన సభలో పాల్గొనడం నుండి మొదలు ఢిల్లీ లో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడ గట్టడంతో పాటు పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. 2004 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ – టీ ఆర్ ఎస్ ల ఎన్నికల పొత్తును కుదిరించడం లో (టీ ఆర్ ఎస్ కు 42 స్థానాలు) పాశ్వాన్ చొరవ కీలకం. అందుకు కొన్ని సీట్లు ఎల్జేపీ కి ఇచ్చి గెలిపించిఉంటామని తెరాస అధినేతలు సాక్షాత్తూ మీడియా ముందే చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఎల్జేపీ నాయకులకు సీట్ల సర్దుబాటు విషయంలో తెరాస నాయకులు పట్టనట్టు వ్యవహరిం చడంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా తెలంగాణ ఉద్యమ నాయకుల కృతజ్ఞత లోపం పట్ల రాం విలాస్ పాశ్వాన్ కొంత కాలంగా అసహనంతో ఉన్నారనే సంగతి మేధావులకు తెలిసిందే. అందుకు ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఏదేమైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకున్నా ఏ ప్రభుత్వంతో కలిసి పనిచేసినా అంతిమంగా అట్టడుగు వర్గాల జాతి ప్రయోజనాలకే పాశ్వాన్ తొలి ప్రాధాన్యతనిచ్చారు. అట్టడుగు స్థాయి నుండి నాయకులను బలోపేతం చేయడం ద్వారానే పార్టీ శక్తివంతంగా వుంటుందని, పార్టీ శక్తివంతంగా వుంటేనే నిమ్నవర్గాలకు అభివృద్ధి తో పాటు అధికారం దక్కుతుందని వారి ప్రగాఢ విశ్వాసం. అందుకే " సబ్ కా సాత్ – సబ్ కా వికాస్'' అని అంటుంటారు. ఇప్పుడీ నినాదాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కూడా చెపుతున్నారు

.5 జూలై 1946న బీహార్ లోని షహర్బన్ని జిల్లా ఖంగా రియాలో సియాదేవి జమున్ పాశ్వాన్ లకు జన్మించిన రాం విలాస్ పాశ్వాన్ పాట్నా యూనివర్శిటీ నుండి ఎం ఏ, ఎల్ ఎల్ బి, డి.లిట్ పూర్తి చేసారు. ఉరకలేసే ఉత్సాహంతో యువకుడిగా వున్నప్పుడే సంయుక్త సోషలిస్ట్ పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేసి 1969లో అలౌలి(ఖంగారియా) అసెంబ్లీ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు పాశ్వాన్. ఆ తరువాత ఎనిమిది సార్లు లోక్ సభ సభ్యునిగా, ఒకసారి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. 1974లో కొత్తగా ఏర్పడిన లోక్ దళ్ పార్టీ లో ప్రవేశించి ఆ పార్టీలో ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు. ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని వ్యతిరేకించి అరెస్టయ్యారు. 1977లో రామ్ విలాస్ పాశ్వాన్ జనతాపార్టీ నుండి మొదటిసారిగా హాజీపూర్ నియోజకవర్గం ఎంపీగా లోక్ సభలో ప్రవేశించారు. ఇక 2009 లో జరిగిన ఎన్నికల్లో మినహా ఇస్తే వరుసగా 1980 1989 1996 మరియు 1998-99, 2004, 2014లలో ఎంపీగా ఎన్నికయ్యారు. 2010 నుండీ 2014 వరకు రాజ్యసభ సభ్యుడిగా వున్నారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయలేదు . 2019లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై కేంద్ర ఆహార, వినియోగదారుల, ప్రజా పంపిణీ మంత్రిగా పనిచేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ 8-10-2020న చివరి శ్వాస విడిచారు. పాశ్వాన్ గారి మరణం పట్ల దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలు తమకొక పెద్ద దిక్కును కోల్పోయినట్టు ప్రకటించారు. జనతా పార్టీలో కొనసాగుతూనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల కోసం దళిత సేన ను ఏర్పచి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విస్తరింప చేసి దళితుల్లో ఆత్మ విశ్వాసం నింపడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో దళిత ముస్లిం మహా సభను విజయవం తంగా నిర్వహించారు. 2000లో స్వంతంగా లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ)ని స్థాపించారు. వీపీ సింగ్ మంత్రి వర్గంలో సంక్షేమ, కార్మిక శాఖామంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీఎస్టీలపై జరిగిన ఘటనలపై స్పందించి ఆయా ప్రాంతాలను సందర్శించారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు చేపట్టిన ధర్నాలో పాల్గొని వారిలో ఉత్తేజాన్ని నింపారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి ఢిల్లీకి వచ్చే దళిత నాయకులకు ధైర్యం కల్పించి మద్దతుగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కారంచేడు, చుండూరు ఘటనలతో చలించిన రామ్ విలాస్ పాశ్వాన్ అప్పటికే రాజ్యాంగంలో పొందుపరచిన పౌర హక్కుల రక్షణ చట్టం ఒక్కటే ఎస్సీ ఎస్టీ లకు సరిపోదని, పౌర హక్కుల రక్షణ చట్టం సరిగ్గా ఉపయోగపడడం లేదని గ్రహించి అటువంటి ఘటనలకు అడ్డుకట్టవేసేందుకు ఇక దేశంలో ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేక చట్టం తేవాలనే ఉద్దేశ్యంతో ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ను తీసుక రావడంలో కృతకృత్యుల య్యారు. ఎస్సీ ఎస్టీ చట్టం విషయంలో సుప్రీంకోర్టు 2018లో ఇచ్చిన తీర్పు లపై కోర్టులో లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ)తరపున రివ్యూ పిటిషన్ ను వేయించడమే కాకుం డా దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఎంపీల బృందంతో ప్రధాని ని కలిసి ఆ చట్టాన్ని పకడ్బందీగా అమలయ్యేలా పార్లమెంట్ ద్వారా 2018లో సవరింప చేశారు. ఇక దేశంలో వెనుకబడిన కులాల అభివృద్ధి సంక్షేమం కోసం బీ పీ మండల్ కమీషన్ అమలు కోసం విశేష కృషిచేసి బీసీలకు అండగా నిలిచారు. కె ఆర్ నారాయణ, అబ్దుల్ కలాం వంటి వారు రాష్ట్రపతి కావడం లో పాశ్వాన్ పాత్ర ఎనలేనిది. భారత పార్లమెంట్ లో బాబా సాహెబ్ బీ ఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయించారు. డాక్టర్ అంబేడ్కర్ కు భారత రత్న అవార్డు ను దక్కించడంలో కీలక పాత్రను పోషించారు. వికలాంగులకు రిజర్వేషన్లు, మండల్ కమీషన్ విషయంలో ప్రధాన పాత్ర వహించారు. కార్మిక మంత్రిగా కార్మికులు అందరికీ సమాన పని సమాన వేతనం అమలు జరిగేలా ప్రత్యేక చట్టాలు తెచ్చారు. రైల్వే శాఖా మంత్రిగా పనిచేసినపుడు సుమారు 50వేల మంది హమాలీల సర్వీసులను రెగ్యులర్ చేశారు. టెలికామ్ శాఖా మంత్రిగా ఉన్నపుడు అన్ని జిల్లాలలో టెలికాం అడ్వైజరీ కమీటీ సభ్యులుగా అనేక మంది బలహీన వర్గాల నాయకులకు అవకాశం ఇచ్చారు. అప్పుడే నాకు రాష్ట్ర స్థాయి టెలికం సలహా కమిటీ సభ్యుడిగా అవకాశం రావడం జరిగింది. ఆ కమిటీలో 4 సార్లు ఎంపీగా పనిచేసిన వారితో పాటు అనేక మంది హేమా హేమీలున్నారు. అందులో అతి చిన్న వయస్సు నాదే. టెలికం శాఖలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘానికి ట్రేడ్ యూనియన్ గుర్తింపునిచ్చారు. తన శాఖ లో పనిచేస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులకు టెలిఫోన్ సౌకర్యం కల్పించి,వారి సేవలను పూర్తిగా వినియోగించుకోగలిగారు. అదే విధంగా ఇతర శాఖల్లో మంత్రిగా పనిచేసినప్పుడు ఇటువంటి అవకాశాలను క్రింది వర్గాలకు ఇచ్చారు. బొగ్గగనుల శాఖామంత్రి గా ఉన్నపుడు గ్యాంగ్ మెన్లకు సైతం 5లక్షలు మెడికల్ ఫెసిలిటీ ఇప్పించారు. 2004 లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా వుండి కేంద్రమంత్రిగా ఎరువులు రసాయనాలు, ఉక్కు శాఖా మంత్రి గా బాధ్యతలు నిర్వహించారు. రైతు సంక్షేమం, వ్యవసాయం, నిరుద్యోగ సమన్యను దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ఆనాటి నా ( కేంద్ర ఎరువుల సలహా మండలి సభ్యులుగా ఇనుగాల భీమారావు) విజ్ఞప్తి మేరకు ప్రైవేట్ పరంగా కాకుండా ప్రభుత్వ ఆధీనంలోనే పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రామగుండం ఎరువుల కర్మాగారం పనులు మళ్లీ జరుగుతున్నాయి. భారత ఆహార సంస్థ (ఎఫ్సీఐ) రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత వారికి ఆరోగ్య పథకం అందించడంలో ఉన్న పరిమితిని పెంచారు. ఉపాధి దొరకక వలస వెళుతున్నకార్మికులకు రేషన్ సమస్య రాకుండా ఉండేందుకు 'వన్ నేషన్ – వన్ రేషన్ ' ను అమలు శ్రీకారం చుట్టారు. ఇక ప్రపంచాన్ని వణికిస్తున్న కారోనా కొవీద్ వల్ల దేశంలో పేదలకు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ అందించారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో రాం విలాస్ పాశ్వాన్ కృషి విశేషం. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ లో యువతకు ఆదర్శం రాం విలాస్ పాశ్వాన్ గారేనని చిరాగ్ పాశ్వాన్ అనేక సందర్భాల్లో చెపుతుంటారు. అందుకే ప్రస్తుత రాజకీయ వ్యవస్థ లో యువతకు ఆదర్శం రాం విలాస్ పాశ్వాన్ గారే. ఇప్పటికే దేశంలో దళితులను / బహుజనులను అనేక గ్రూపులుగా విడిపోయి ఉన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో అందరితో ఉంటూ అందరికోసం కృషిచేసిన రామ్ విలాస్ పాశ్వాన్ తాను స్థాపించిన దళిత సేన బాధ్యతలను తన తమ్ముడు పశుపతి కుమార్ పరాస్ కు లోక్ జనశక్తి పార్టీ బాధ్యతలను తన కుమారుడు చిరాగ్ కుమార్ పాశ్వాన్ కు అప్పగించారు. వీరు ఐక్యంగా ఉండి రామ్ విలాస్ పాశ్వాన్ గారి ఆశలను ఆశయాలను తుంగలో తొక్కినట్టు ఇటీవలి పరిణా మాలు గమనించవచ్చు. బాబాయ్ అబ్బాయ్ ల తగవు వారి ఇంటి సమ స్య కాదు. దేశంలో ఉన్న కోట్లాది మంది రామ్ విలాస్ పాశ్వాన్ గారి అభిమానుల, శ్రేయోభిలాషుల, అనుయాయుల సమస్య. కావున దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లను ఏకం చేసి వారికి అండగా ఉండాలనే రామ్ విలాస్ పాశ్వాన్ గారి ఆశయాల సాధన కోసం ఎన్ని అవాంతరాలనైనా ఎదుర్కొని, ఉన్న అంతరాలను తొలగించుకొని ముందుకు సాగితేనే రామ్ విలాస్ పాశ్వాన్ గారికి నిజమైన నివాళి.




**ఇనుగాల భీమారావు,**
**లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

# గ్రామాల అభివృద్ధిలో పురోగతి సాధించాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జూలై 04 ప్రజాపాలన బ్యూరో :గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ పౌసుమి బసు అన్నారు.ఏడో విడత హరితహారం, నాలుగో విడత పల్లెప్రగతి కార్యక్రమాల్లో భాగంగా నాల్గవ రోజైన ఆదివారం ధారూర్ మండలం గడ్డమీది గంగారాం గ్రామంలో పల్లె ప్రగతి హరితహారం కార్యక్రమాల్లో పాల్గొని గ్రామంలో కలెక్టర్ మొక్కలు నాటారు. గ్రామాన్ని పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచేలా గ్రామంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామస్తులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.పల్లెలను పచ్చగా ఉంచడమే ధ్యేయంగా మొక్కలు నాటడం జరుగుతుందని వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామంలోని ఎస్.సి కాలనీలో పర్యటించి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి కొత్త భవనాన్ని నిర్మించుకొవాలని భవన యజమానికి సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఇండ్లపై వేలాడే కరెంటు వైర్లను సరిచేయాలని, వంగిన, తుప్పు పట్టిన కరెంట్ స్తంభాలను తొలగించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీలను పరిశీలించి మురికి తొలగించాలని, మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట కొత్త డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామంలో ఉన్న పాడుబడిన బావిని పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బావిపై జాలీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని రోడ్ల పై చెత్తను వేయరాదని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఇంటింటి నుండి తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున కలెక్టర్ అందించారు. గ్రామంలో రోడ్లకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కుక్కింద గ్రామంలో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సర్పంచ్ అమర్ నాథ్, జడ్పీటీసీ సుజాత, ఎంపిడిఓ ఉమాదేవి, డిఈఓ రేణుకా దేవి, డిఎల్ పి ఓ అనిత, తహాసీల్దార్ భీమయ్య, డి ఆర్ డి ఏ పిడి కృష్ణన్, ఎపిఓ సురేష్, ఇంచార్జి పంచాయతీ సెక్రటరీ వేమారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యజ్ఞంలా కొనసాగుతున్న పల్లెప్రగతి

వికారాబాద్ జూలై 04 ప్రజాపాలన బ్యూరో : పల్లె ప్రాంతాలు పచ్చని మొక్కలతో పచ్చందాలను పరిమళింపజేస్తున్నాయి. పల్లె వాసులకు స్వచ్ఛమైన ఆక్సీజన్ లభిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి పల్లె ప్రవేశ రోడ్డుకు ఇరువైపుల కోనపర్పస్ మొక్కలు పచ్చని అందాలు విరజిమ్మతున్నాయి. గ్రామాలకు వచ్చే వారి చూపును కదలనివ్వడంలేదు. గ్రామాల సర్పంచులు, కార్యదర్శుల కృషికి అద్దం పట్టేలా హరితహారం కొనసాగుతున్నది. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోని బురాన్ పల్లి, బురాన్ పల్లి తాండ, కామారెడ్డిగూడ, పాతూర్, పులుసుమామిడి, పీరంపల్లి గ్రామాలలో మొక్కల పంపిణీ, శ్రమదానం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ మమత సాయిక్రిష్ణగౌడ్, కార్యదర్శి రాములు. కామారెడ్డిగూడ సర్పంచ్ సామల పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి శిల్ప. పాతూర్ సర్పంచ్ దొడ్ల లలిత నర్సింహారెడ్డి, కార్యదర్శి సుహాసిని. పులుసుమామిడి సర్పంచ్ నారెగూడెం కమాల్ రెడ్డి, కార్యదర్శి రాములు. పీరంపల్లి సర్పంచ్ జయమ్మ నరేందర్ రెడ్డి, కార్యదర్శి రుక్మిణిల నిరంతర శ్రమ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నది. తులసి, జామ, నిమ్మ, గులాబి, మందార, ఉసిరి, కరివేపాకు, బొప్పాయి మొక్కలలో ఇంటి యజమానులకు అవసరమైనవి 6 మొక్కల చొప్పున పంపిణీ చేయడం విశేషం. సిఎం కెసిఆర్ మానస పుత్రిక అయిన పల్లె ప్రగతిని ప్రతి గ్రామ సర్పంచ్, కార్యదర్శి పట్టు వదలని విక్రమార్కుల్లా కృషి చేస్తున్నారని గ్రామీణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంతో పని చేస్తున్నామని సర్పంచులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టణ ప్రగతితో స్పష్టమైన మార్పు రావాలి

**– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జూలై 04 ప్రజాపాలన బ్యూరో :పట్టణ ప్రగతి ద్వారా వికారాబాద్ మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో స్పష్టమైన మార్పు రావాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మూడవ పట్టణ ప్రగతిలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో పర్యటించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 17వ వార్డులో పర్యటన చేసి పట్టణ ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పరిశుభ్రత, హరితహారం తదితర కార్యక్రమాలను తనిఖీ చేశారు. మొక్కల చుట్టూ తప్పనిసరిగా పాదులు చేయాలన్నారు.

సీఎం దళిత్ ఎంపవర్మెంట్ పథకం అద్భుతమైనది :

వికారాబాద్ నియోజక వర్గంలోని షెడ్యూల్ కులాల నాయకులు, మేధావులు సీఎం దళిత్ ఎంపవర్మెంట్ పథకం పై చర్చించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా దళితులకు విద్యావరంగా ప్రోత్సహించాలన్నారు. భూమి లేని దళిత రైతులకు కూడా రైతు భీమా వర్తించేలా చేయాలన్నారు. అసలైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించాలన్నారు. పథకంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించడానికి ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. ఉచిత విద్యుత్ సబ్సిడీ 100 నుంచి 200 యూనిట్లుకు పెంచాలన్నారు. ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ పథకం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 1200 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. మొదటి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోని వందమంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు మధ్యవర్తులు లేకుండా స్వయంగా బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం దళితుల అభివృద్ధికి తోడ్పడి, గౌరవంగా జీవించే స్థాయికి ఎదిగేలా కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, దళితుల అభివృద్ధి కోసం చర్చించామన్నారు. మీరు ఇచ్చిన సలహాలను సూచనలను ముఖ్యమంత్రి కేసీఆర్ కు చేరే విధంగా నేను అనుసంధాన కర్తగా వ్యవరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, %ఐఖీూ% వేణు, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి షరీఫ్, మున్సిపల్ కమీషనర్ బుచ్చయ్య, కౌన్సిలర్ సురేష్ నాయకులు రమణ, %ూజు% రాయుడు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికిమా వంతు సహకారం అందిస్తాం:బీజేపి



బాలాపూర్, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్లాటినం సిటీ కాలనీలో నివాసముండే ఉద్యోగులకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి అందెల పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27 వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సూచి బోర్డులను బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..... కొత్త కాలనీల కాలనీ వాసులతో పాటు అభివృద్ధి, ఏర్పాటుకి గ్రామాల రూపు రేఖలు మారుతున్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ప్లాటినం సిటీ కాలలో నివాసముండే ఉద్యోగులు స్థానికులు ఏ ఇబ్బందులు ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భవిష్యత్తులో తన వంతు సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.....,.. ఏడాది చివరి నాటికి రోడ్లు, మరమ్మతులు కొత్త రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని కాలనీ వాసులతో అన్నారు. రెండేళ్లలో కృష్ణ వాటర్ ప్రతి ఇంటికి వచ్చేటట్లు కృషి చేస్తానని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కెనడీ, పవన్, శ్రీకాంత్, ప్రకాష్ రెడ్డి ప్రసాద్ కమలాకర్ గోపి, సహాయ స్థానికులు బీజేపీ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి లో గ్రామాభివృద్ధి



వలిగొండ జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో 4వ విడత పల్లె ప్రగతిలో భాగంగా అదివారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లకు ఇరువైపులా కంపచెట్లను జెసిపితో తొలగించి శానిటైజర్ రోడ్డుకిరువైపులా చలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బోడ లక్ష్మమ్మ బాలయ్య, కార్యదర్శి మల్లం సరిత, కారోబార్ మల్లేశం,వార్డు మెంబర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ:5 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా కంది మండలం లోని చేర్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీరామ ఆలయాన్ని ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా ఆలయ భవనం నిర్మాణానికి గాను తనవంతు సహాయంగా 5 లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, నాగభూషణం మాట్లాడుతూ గ్రామంలోని రామాలయ నిర్మాణానికి అందరి సహకారాన్ని తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నీ తాము కలిసి ఆలయ అభివృద్ధి ,భవన నిర్మాణానికి సహకరించాలని కోరడంతో నేడు ఆలయాన్ని సందర్శించి తనవంతుగా రూపాయలు ఐదు లక్షలు అందజేశారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం లోనే కాకుండా పక్కనే ఉన్న సంగారెడ్డి నియోజకవర్గంలో కూడా తమ స్వగ్రామం లోని ఆలయానికి కోరిన వెంటనే ధనసహాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, నాయకులు చంద్రారెడ్డి, ప్రభాకర్, రాములు, శంకర్, శ్రీధర్ ,హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల గూడెం శ్రీ కేతకి సమేత భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన





పటాన్చేర్, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి :ఇానూరు గ్రామపంచాయతీ పరిధిలోని కంచర్లగూడెం లో ఏర్పాటు చేసిన శ్రీ కేతకీ సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శాసనమండలి ప్రోటేమ్ చైర్మన్ భూపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి, పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, జెడ్ పి టి సి లు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ఉమవతి గోపాల్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపిడిఓ బన్సిలాల్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీర్జాదిగూడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం:మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూలై4 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా,ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టు నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో పీర్జాదిగూడ రూపురేఖలు మారాయని ప్రతి డివిజన్లో పిచ్చి మొక్కల తొలగింపు, రోడ్లు మరియు డ్రైనేజీ క్లీనింగ్, కాలీ ప్లాట్లలో చెత్త తొలగించుట, విద్యుత్ దీపాల పరివేక్షణ, నాళాల శుభ్రత మొదలగు పనులతో పీర్జాదిగూడ కార్పొరేషన్ మొత్తం సర్వాంగ సుందరంగా మారుతుందని అదేవిదంగా హరితహారం కార్యక్రమంలో పట్టణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వారిని పరిరక్షించడంతో ప్రస్తుతానికి చాలా కాలనీలలో పచ్చదనంతో కళకళలాడుతున్నవాని పట్టణ ప్రగతి మరియు హరితహారం కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలో స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో 7వ డివిజన్, 25డివిజన్ మరియు 22వ డివిజన్లలో నిర్వహించిన పట్టణ ప్రగతి మరియు హరితహారం కార్యక్రమం, వార్డు కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ సిటిజన్స్, యువకులు, మేధావులు మహిళల కమిటీల సభ్యులతో డివిజన్లలో ఉన్నటువంటి సమస్యలు గురుంచి తెలియచేసి మరియు డివిజన్ అభివృద్ధి కోసం వారి సలహాలు సూచనలు తీసుకున్నారు, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారి లింగస్వామి, కార్పొరేటర్లు మాడుగుల చంద్రకళ, దొంతిరి హరిశంకర్ రెడ్డి, భీంరెడ్డి నవీన్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ జగన్మోహన్, నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, కోటగిరి శ్రీకాంత్ గౌడ్, అనిల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 27 వ డివిజన్ లోనీ న్యూ కాలనీ లో సూచిక బోర్డులను ఆవిష్కరించిన.... అందెల



బాలాపూర్,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:ప్లాటినం సిటీ కాలనీలో నివాసముండే ఉద్యోగులకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్థానిక నియోజకవర్గ ఇన్చార్జి అందెల పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 27 వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సూచిక బోర్డులను బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కొత్త కాలనీల కాలనీ వాసులతో పాటు అభివృద్ధి, ఏర్పాటుకి గ్రామాల రూపు రేఖలు మారుతున్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ప్లాటినం సిటీ కాలలో నివాసముండే ఉద్యోగులు స్థానికులు ఏ ఇబ్బందులు ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భవిష్యత్తులో తన వంతు సహకారం పూర్తిగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.....,. ఈ. ఏడాది చివరి నాటికి రోడ్లు, మరమ్మతులు కొత్త రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని కాలనీ వాసులతో అన్నారు. అదే విధంగా రెండేళ్లలో కృష్ణ వాటర్ ప్రతి ఇంటికి వచ్చేటట్లు కృషి చేస్తానని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కెనడీ, పవన్, శ్రీకాంత్, ప్రకాష్ రెడ్డి ప్రసాద్ కమలాకర్ గోపి, సహాయ స్థానికులు బీజేపీ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కష్టం కాలంలో అండగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు



బోనకల్,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:సామాజిక సేవ లక్ష్యంగా కరోనా మొదటి వేవ్ ప్రారంభం అయినప్పటి నుండి నేటివరకు కరోనా బాధితుల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు సాగుతున్న %బ% వేటి ఉపాధ్యాయుడు గుగులోతు. రామకృష్ణ, బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన రామకృష్ణ. కరోనా మొదటి వేవేలో ఉచిత హెూమియో మందులుఈ పంపిణీ చేయడం జరిగింది. కరోనా బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలనుచైతన్యం చేయడం జరిగింది. మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. కరోనా ను కట్టడి చేయడంలో ప్రధాన భూమిక వహిస్తున్న రక్షకభటులను సన్మానించడం జరిగింది తన బామ్మర్ది డాక్టర్ కేశవ నాయక్ సహకారంతో ఎంతోమందికి కి కరోనా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు మరియు ఆన్లైన్ ట్రీట్మెంట్ కూడా ఇప్పించడం జరిగింది. కరోనా బారిన పడి చనిపోయిన భాణోతు స్వాతి అంత్యక్రియలు నిర్వహించడంలో కీలక పాత్ర వహించడం జరిగింది. టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ, మండల ఉపాధ్యాయుల చేయూతతో 10,000 పదివేలు విలువచేసే నిత్యావసర వస్తువులను ఖమ్మంలోని వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది.కరోనా సెకండ్ వేవే లో అందించిన సామాజిక కార్యక్రమాలుకరోనా వ్యాక్సినేషన్ కోసం ఆరోగ్య యాప్ లో ఎంతోమందికి ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ ఉచితంగా చేయడం జరిగింది. తను సొంతంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి డాక్టర్ కేశవ్ నాయక్ , డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ శ్రీకాంత్ గారిచే సలహాలు , సూచనలు ఇప్పించడం జరిగింది.ఉన్న ఊరు కన్న తల్లిని మర్చిపోరాదని ధ్రుడ సంకల్పంతో తాను జన్మించిన రావినూతల గ్రామానికి తన స్నేహితులు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయ మిత్రులు, కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో గ్రామ పెద్దల అందరిని కలుపుకుని కరోనా బారిన పడి తీవ్ర మనోవేదనకు గురి అవుతున్న ప్రతి ఒక గడపను సందర్శించి వారికి మనోధైర్యం ఇవ్వటంతో పాటు చికెన్ ,పండ్లు ,కూరగాయలు, రాగి జావా పంపిణీ చేయడం జరిగింది. ఫ్రంట్ లైన్ వారియర్స్కు పేస్ ఫీల్డ్ , మాస్కులు, శానిటేజ్రర్లు పంపిణీ చేయడం జరిగింది బోనకల్ మండల ఉపాధ్యాయులు టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఇచ్చిన సహకారంతో 44 వేల రూపాయలను బోడేపూడి ఐసోలేషన్ కేంద్రానికి అందించడంలో చురుకైన పాత్రను పోషించడం జరిగింది. కరోనా బాధితుల రోజువారి ప్రోగ్రెన్ ను తెలుసుకుంటూ డాక్టర్ శ్రీకాంత్ గారిచే వారికి సలహాలు సూచనలు ఇప్పించడం జరిగింది. వ్యాక్సినేషన్ వేయించుకోవడం వల్ల కరోనా బారిన పడకుండా ఉండొచ్చని ప్రజల్లో చైతన్యం కల్పించడం జరిగింది, డాక్టర్ శ్రీకాంత్ గారి కోరిక మేరకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ గారి సహకారంతో చేతనఫౌండేషన్ ద్వారాబోనకల్ పిహెచ్ సి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఆక్సిజన్ కాన్సెంట్రేట్ ను ఇప్పించడం జరిగింది. గ్రామంలోని యువజనుల ను చైతన్యపరిచి కరోనా బాధితులకు అండగా నిలిచేందుకు కృషి చేయడం జరిగింది. బోనకల్ మండల కేంద్రంలో కరోనా టెస్ట్ కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం అల్పాహార పంపిణీ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సహకారంతో పాలు పంచుకోవడం జరిగింది, టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ చేయూతతో మానసిక వికలాంగుల కేంద్రం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా మడుపల్లి లో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు

మధిర జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మడుపల్లి లో వంగవీటి మోహన రంగా 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.రంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ రంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కుల మత రాజకీయాలకు అతీతమైన నాయకుడని కొనియాడారు. రంగా అభిమానులు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారని, రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు.


## ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## మధిరలో ఘనంగా నిర్వహించిన కొణిజేటి రోశయ్య జన్మదినోత్సవ సంబరాలు



మధిర, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో 88 వ జన్మదినోత్సవ వేడుకలుఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉభయ రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి , ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఫౌండర్, తమిళనాడు మాజీ గవర్నర్, ఎన్నో దశబ్దాలుగా బడ్జెట్ సమావేశాలు నిర్వహించిన రాజకీయ కురువృద్ధుడు శ్రీ కొణిజేటి రోశయ్య 88 వ జన్మ దినోత్సవ సందర్భంగా ఈ రోజున శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో అధ్యక్షులైన కురువెళ్ళ కృష్ణ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారుఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, వాసవి కళ్యాణ మండపం మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల నరసింహారావు, పుల్ల కాండం చంద్రశేఖర్, పి సత్యనారాయణ మూర్తి, మాధవరపు నాగేశ్వరరావు,మిరియాల రమనగుప్త, పల్లపోతు ప్రసాద్, దాచేపల్లి రాము, గుండెల ముత్తయ్య, చెడే రామకోటేశ్వరరావు, కుంచం కృష్ణారావు, వనమా వేణుగోపాలరావు, నంబూరు మురళి,, మహంకాళి శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఏడవ రోజుకు చేరిన అఖిలపక్షం పార్టీల రిలే నిరాహార దీక్ష



మధిర, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీమధిర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పోస్టు భర్తీ చేయాలని కోరుతూ అఖిలపక్షం పార్టీ ల ఆధ్వర్యంలో ఏడో రోజు కు చేరిన రిలే నిరాహార దీక్ష , ఈ దీక్షలో కూర్చున్న వారు కాంగ్రెస్ పార్టీ షేక్ జహంగీర్,మైలవరపు చక్రి ,టీడీపి పార్టీ నుంచి కోనేరురాణి,మరియదాసు, సీపీఐ పార్టీ %ఎష్ట్ర% నరసింహ రావు,%జూ% జయరాజు..ఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంసెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుచావా వేణుమాజీ సర్పంచ్ కర్నాటి రామారావులి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి బెజవాడ రవి బాబు, సీపీఐ మండల కార్యవర్గపు సభ్యులుఅన్నరపు సత్యనారాయణ,టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావుటీడీపీ అధికార ప్రతినిధి గడ్డం మల్లికార్జునరావు, దీక్ష ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, ముస్లిం వెల్ఫేర్ కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ అలీ,ఆదిములం శ్రీనివాసరావు,సీపీఐ మండల సెక్రటరీ ఉట్ల కొండలరావు,చావా మురళి,టీడీపీనాయకులు జగన్,మొదలగువారు పాల్గొన్నారు..

## యూత్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొణిజేటి రోశయ్య 88 జన్మదిన వేడుకలు



మధిర, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మధిర యూత్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన కొణిజేటి రోశయ్య 88వ జన్మదిన వేడుకలను స్థానిక సేవాసదనం మానసిక వికలాంగుల మధ్యలో ఘనంగా నిర్వహించారు. అనంతరం యూత్ క్లబ్ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ మాట్లాడుతూ.గుంటూరు జిల్లా లోని వేమూరు గ్రామంలో 1933 జూలై 4న ఆదెమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారని, 1968లో తొలిసారిగా శాసనమండలికి ఎన్నికయ్యారని,అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా పనిచేశారని, ఇతడికి ఆర్థిక సంబంధ విషయాలు, రాజకీయాలపై మంచి పట్టు ఉన్న నాయకుడు అని అంతటి మహనీయుని జన్మదిన వేడుకలను మానసిక వికలాంగుల ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ వాసవి క్లబ్ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ, మిరియాల వెంకటరమణ గుప్తా, సురేష్, కృష్ణమూర్తి, కృష్ణారావు, వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో మూడవ విడత పట్టణ ప్రగతి



పరిగి జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపల్ పరిధిలో ఆదివారం మూడవ విడత పట్టణ ప్రగతి – హరితహారం లో భాగంగా స్థానిక శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ 9వ వార్డులో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డుల్లో పురాతన శిధిలావస్థలో ఉన్నటువంటి ఇళ్లను కూల్చడం, ఎలక్ట్రిక్ స్తంభాలను తొలగించడం, ఇంటింటికి చెత్తను వేరు చేయుట, శ్రమదానం, పొదలను తొలగించుట, రోడ్ల పక్కన చెట్లను పనులు చేపట్టడం జరిగిందన్నారు .అనంతరం చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మూడవ వార్డు,13వ వార్డులలో పనులను పరిశీలించారు , ఈ కార్యక్రమంలో జడ్పిటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి , ఎంపీపీ అరవింద రావు మండలాధ్యక్షులు ఆంజనేయులు తెరాస సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి , సురేందర్ , జిల్లా కో ఆప్షన్ సభ్యులు హాఫీజ్ ,వార్డు కౌన్సిలర్స్ శబ్బనూర్ రియాజ్ వేముల కిరణ్ , మునీర ,బి రవి కుమార్ , ఎర్రగడ్డపల్లి కృష్ణ ఆయా కాలనీ స్పెషల్ ఆఫీసర్లు మహేష్, వేణు, ఖాదిర్, నాయకులు నరేష్ యాదవ్ ,దోమ శ్రీశైలం, బాల్ నగర్ బాబయ్య, యాదయ్య, రాజు, ఆనంద్, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలి




పరిగి 4 జులై ప్రజా పాలన ప్రతినిధి : పల్లెప్రగతిలో భాగంగా ఆదివారం సర్పంచ్ రాజిరెడ్డి వార్డ్ సభ్యులు గ్రామస్తులు అంగన్వాడీ మహిళా సంఘాల వారితో కలిసి శ్రమదానం చేసారు. పరిసరాలను శుభ్రం చేయించి, ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.తడి పొడి చెత్త పై ఇంటింటికెళ్లి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెంద్రశేఖర్,ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్,గ్రంథలయ శాఖ డైరెక్టర్ యాదయ్య గౌడ్,వార్డ్ సభ్యులు లక్ష్మణ్,వసంతరావు,మైను, అంగన్వాడీ టీచర్స్,మహిళా సంఘం సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రతే లక్ష్యంగా పట్టణ ప్రగతి:డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్



మేడిపల్లి, జూలై4 (ప్రజాపాలన ప్రతినిధి) :పచ్చదనం పరిశుభ్రతే లక్ష్యంగా పట్టణ ప్రగతి మహా యజ్ఞంలా ముందుకు సాగాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ హాజరయ్యారు. పట్టణ ప్రగతిలో చేయవలసిన పనుల కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ఇరుపక్కన మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించడం, ఓపెన్ ప్లాట్స్ లో పేరుకున్న చెత్తను శుభ్రపరచడం, మురుగునీరు నిలవకుండా, దోమలను నివారించే విధంగా చూసుకోవాలని, డ్రైనేజీ సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కరించడం చేయడం, విద్యుత్, మంచినీటి వ్యవస్థను సరిచూసుకోవడం లాంటి అభివృద్ధి పనులను చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ అవేర్నెస్ కోసం సైకిల్ ర్యాలీ



బెల్లంపల్లి జూలై 4 ప్రజా పాలన ప్రతినిధి:కోవిడ్ అవేర్నెస్ కోసం బెల్లంపల్లి లోని ఏఎం సి గ్రౌండ్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన పది కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భావన రుషి,, తెరాస నాయకులు నర్సింగం, కొమ్మెర లక్ష్మణ్, రెవెల్లి విజయ్, అనిల్ , కొట్టే వినయ్, కమల్ షార్ధ, చెవిటి సుదర్శన్,లయన్స్ క్లబ్ సభ్యులు వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ రాములు తో ఇష్టా గోష్టి - చిందం సునీత రచయిత్రి



ప్ర : 11) లిసాహిత్యంలో ఇప్పుడున్న ప్రక్రియలపై మీ అభిప్రాయం

జ : ఆధునిక ప్రక్రియలు పెరుగుతున్నాయి. కొత్త ప్రక్రియలు ఎదుగుతున్నాయి. టీ.వి లో, యూట్యూబ్ లో ఇంటర్నేట్ ప్రక్రియలు నూతన పోకడలు పోతున్నాయి. అన్ని ఆహ్వానించదగినవే. సాహితీవేత్తలు అన్నింట్లో అభినివేశ%శీ% సాదించాలి. ఒకే ఒక ప్రక్రియకు పరిమితం కావడం దృష్టిలోపం ఆది సామర్థ్యానికి నిదర్శనం కాదు. సామర్థ్యం పెంచుకోవాలి. అధ్యయనం పెంచుకోవాలి. కథకులు, వచన కవులు పాటలు రాయాలి. కథలు రాయాలి, నవలలు రాయాలి, ఉపన్యాసం ఇవ్వాలి, చక్కని వ్యాసాలు రాయాలి. టివి ఛానల్ కు అనేక ప్రక్రియ లు రాయాలి, రేడియో దూరదర్శన్ లకు కూడా అన్ని ప్రక్రియల్లో రాయాలి.

ప్ర : 12) శ్రీ శ్రీ గారి పై మీ అభిప్రాయం ఏమిటిలి

జ : శ్రీ శ్రీ గురించి చెప్పాలంటే తన కాలంలో కవులను ప్రభావితం చేసినవారు. తన వెంట కొంత కాలం సాహిత్యాన్ని నడిపించారు సినిమాల్లో కూడా అద్భుతమైన సాహిత్యం రాశారు.

ప్ర : 13) తెలంగాణ రాష్ట్ర బి. సి కమిషన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టాక బీసీ కమిషన్ తరపున ప్రచురించిన పుస్తకాలేమైనా ఉన్నాయా

జ : 1) అనంతరామన్ కమిషన్ నివేదిక 1970( అనువాదం )2018

2) మండల్ కమిషన్ నివేదిక(1980) అనువాదం 2018

3) ఎల్. జి. హవనూర్ నివేదిక (1975) అనువాదం 2018

4) బీసీ నోట్ బుక్ – బి. ఎస్.రాములు 2018

5) జస్టిస్ చిన్నరెడ్డి కమిషన్ నివేదిక అనువాదం 2018

6) మురళీధర్ రావు కమిషన్ నివేదిక (1983) 2018

7) జస్టిస్ జనార్ధనమ్ కమిషన్ నివేదిక (69 శాతం తమిళనాడు రిజర్వేషన్లు )2019

8) కొన్ని సామాజిక వర్గాల బీసీ ఇ గ్రూప్ రిజర్వేషన్ ల నివేదిక 2017

9) B. C.Note Book English - B.S.Ramulu 2019

ప్ర : 14) నూతన కవులకు మీరిచ్చే సందేశం:

జ : ఇంగ్లీష్ లో అంతర్జాతీయ స్థాయిలో బహుమతి పొందిన షార్ట్ లిస్ట్ అయినా కథలను, నవలలను కష్టపడి అయినా చదవాలి. శైలి శిల్పం మిల్క్ మెరుగుపరుచుకోవాలి. వచనకవిత్వం సరలంగా గాడంగా ఉండాలి.

ఇలా తన సందేశంతో అనేక విషయాల్ని మన శ్రీ శ్రీ కళా వేదికతో పంచుకున్న బహుముఖప్రజ్ఞాశాలి శ్రీ బి. ఎస్ రాములు గారికి హృదయ పూర్వక అభినందనలు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.



ఈ అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డా : కత్తి మండ ప్రతాప్ గారికి, అధ్యక్షులు డా : నరేంద్ర గారికి, కార్యవర్గసభ్యులందరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**సాహిత్యప్రియ, సాహిత్య శ్రీ**
**శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ కార్యదర్శి**
**చిందం సునీత**

# ఛాయిస్ క్యాబ్స్ సర్వేసెస్ లోగో ఆవిష్కరణ










అమీర్ పేట్ జోన్(ప్రజాపాలన ప్రతినిధి) : డ్రైవర్లు, వినియోగదారులు ఎదుర్కొంటున్నా సమస్యల పరిష్కారానికి ఛాయిస్ క్యాబ్స్ సర్వేసెస్ ను హైదరాబాద్ నగర మార్కెట్ లోకి విడుదల చేస్తున్నట్లు ఛాయిన్ క్యాబ్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ లు సత్యనారాయణ, రసమల్ల, నిలేష్ లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఇందుకు సంబంధించిన లోగో ను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ఇతర క్యాబ్ సర్వేసెస్ సంస్థలు అనుసరిస్తున్న విధానాల వల్ల క్యాబ్ డ్రైవర్లు, వినియోగదారులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిగణనలోకి తీసుకుని డ్రైవర్ల మీద మానసిక ఒత్తిడి పెరగకుండా వినియోగదారులు డ్రైవర్ కు ఇచ్చే రేటింగ్ విభాగానికి సంబంధం లేకుండా 0% కమిషన్ తో ఈ సర్వీసు ను తీసుకు రావడం జరిగింది అని తెలిపారు.

తమ కంపనీ డ్రైవర్లు అందరూ 15 సంవత్సరాల అనుభవం కలవరని తెలిపారు . డ్రైవర్లు కేవలం ఛాయిస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్టర్ అయితే చాలు అని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ కు నెలకు ఒకసారి రిజిస్ట్రేషన్ చార్జెస్ ఉంటాయని తెలిపారు. ఎటువంటి సమయంలోనూ అదనపు చార్జీలు లేకుండా వినియోగదారుల భద్రత, నమ్మకమే తమ లక్ష్యంగా ఈ సర్వీసెస్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం %షషష.ఎష్ట్రశీఅం.ఱఅ% వెబ్ సైట్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## ఆర్యవైశ్యుల పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్లక్ష్య ధోరణి విడనాడాలి



మధిర, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీఆర్యవైశ్య సంఘం నాయకులు కుంచం కృష్ణారావు గత ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ 2019 లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి జరగబోయే హుజురాబాద్ ఉప ఎన్నికల ఎఫెక్ట్ లో భాగంగా కమలాపూర్ వైశ్య సామాజికవర్గానికి కమ్యూనిటీ హాల్ స్థలం తో పాటు కోటి రూపాయలు ప్రకటన చేసినందుకుసంతోషపడాలా లేక షావుకారు గాడు అని ఈ మధ్య జరిగిన సభలో అవమానపరిచినందులకు బాధ పడాలా? ఇచ్చిన వాగ్దానాన్ని అమలు పరచకుండా ఈతాకు ఇచ్చి తాటాకు దొబ్బినట్లు అనే సామెతను నిజం చేస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుపేద ఆర్యవైశ్య సోదరులు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన మాట ప్రకారం హుజురాబాద్ ఉప ఎన్నికల లోపు వెయ్యి కోట్ల రూపాయల ఫండింగ్తో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించాలని మరియు మంత్రివర్గంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని అదేవిధంగా ప్రధానమంత్రి మోడీ గారు ఇచ్చిన 10% ఈడబ్ల్యూఎస్ రాష్ట్రంలో పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కుంచం కృష్ణారావు డిమాండ్ చేశారు.



## ఘనంగా శ్రీసీతా రామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

మేడిపల్లి, జూలై4 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ సాయి మారుతి నగర్లో స్థానిక కార్పొరేటర్ కాటపల్లి లత రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు, బోడుప్పల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, కార్పొరేటర్లు దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్, మహేందర్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాటపల్లి రామచంద్రా రెడ్డి, కొత్త రవి గౌడ్,మోదుగు శేఖర్ రెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్,7వ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు కాటపల్లి సత్యంరెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆల్వా అమర్ లింగా రెడ్డి,7వ డివిజన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పీసీ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,సాయి మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ,కాలనీ వాసులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి

**కార్పొరేటర్ రమ వెంకటేష్ యాదవ్**



మేడిపల్లి, జూలై4 (ప్రజాపాలన ప్రతినిధి) :డివిజన్లోని ప్రజల సహకారంతో డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ తెలిపారు. డివిజన్లో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని కార్పొరేటర్ రమ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ సామల బుచ్చి రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ పాల్గొన్నారు. పట్టణ ప్రగతిలో చేయవలసిన పనుల కార్యాచరణ ప్రకటించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు మరియు సీనియర్ సిటిజన్స్, యువకులు, మేధావులు పాల్గొని డివిజన్లో ఉన్నటువంటి సమస్యలు గురుంచి తెలియచేసి మరియు డివిజన్ అభివృద్ధి కోసం వారి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర రెస్క్యూ టీం ను వరించిన స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



మధిర,జులై 04, ప్రజాపాలన ప్రతినిధి: అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. అనేకమంది అనాథల పాలిట దేవుడిగా.. ఎన్నో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి. ఎంతో మంది ఆపదలో ఉంటే రక్షించి. ఆకలి అన్న వాడికి అన్నం పెడుతూ.. మధిర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన లిమధిర రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల రామకృష్ణ నిస్సి హరినీ లను. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు..బొమ్మెర రామ్మూర్తి దోర్నాల రామకృష్ణ నివాసంలో కలిసి సత్కరించారు.. ఈ సందర్భంగా రామ్మూర్తి గారు మాట్లాడుతూ.. మధిర ప్రజలకు ఎంతగానో సేవ చేస్తున్న రామకృష్ణ నిస్సి హరినీ లకు తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందజేస్తామని ముందు ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలవాలని.. స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు హైదరాబాదులో ఈ నెల 25వ తారీకు నాడు అందుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని.. కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ శివాలయం చైర్మన్ .కోమటిడి. శ్రీనివాసరావు. దోర్నాల దినకరన్. జాగృతి బొబ్బిలపాటి.బాబురావు. కంభంపాటి కిరణ్ కుమార్. డెంటల్ డాక్టర్ లక్ష్మీపతి. పేరోళ్ల. శ్రీను మోహన్ చైతన్య పలువురు పాల్గొన్నారు.

## 'భావితరాలకు ఆదర్శ పాత్రులు మన చేకూరి కాశయ్య '



మధిర జ్రులై 04, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీ మధిరలోరోజు చేకూరి కాశయ్య గారి సంస్మరణ సభను నిర్వహించిన వారి మిత్రబృందం దీనికి అధ్యక్షత వహించిన శ్రీ కు శ్రీ కృష్ణ ప్రసాద్ సభలో కాకతీయ కమ్మ సేవా సమితి ముఖ్య నాయకులు శ్రీ చెరుకూరు నాగార్జున రావు మాట్లాడుతూ తూ భావితరాలకు ఆదర్శ పాత్రులుగా నిలిచారని వివాద రహితుడు మృదుస్వభావి మచ్చలేని రాజకీయ జీవితం గడిపి మధుర ప్రాంతానికి వన్నె తెచ్చారని కొనియాడారు ఉమ్మడి జిల్లాలో కమ్మ సంఘం ఐక్యతకు కృషి చేశారని ఎంతోమంది కి రాజకీయ ఆదర్శ పాత్రుడిగా పెద్దగా స్నేహశీలి గా మెలిగి మధ్య ప్రాంతం వాసుల మనసు లో లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మొండితోక లత మాజీ శివాలయం చైర్మన్స్ శ్రీనివాస రావు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు కాకతీయ కమ్మ సేవా సమితి రిటైర్డ్ఎండ్.ఓ నాగేశ్వరావుటిఆర్ఎస్ టిడిపి నాయకులు మల్లాది హనుమంతరావు వాసిరెడ్డి రామనాథం మల్లు నందినిపాల్గొన్నారు.

## సంతకం పోలదు - చెక్కు చెల్లదు

జూలై 4 హైదరాబాద్ ప్రజాపాలన: చెక్కు పైన ఉన్న అధికారి సంతకం బ్యాంకు రికార్డులలో భద్రపరిచిన సంతకానికి పోలికలేదని చెక్కును తిప్పిపంపిన బ్యాంక్ సిబ్బంది. అన్ని బ్యాంకులతో ఇలాంటి ఇబ్బందులు సాధారణ కస్టమర్లకు సర్వసాధారణమే. ఇలాంటి సంఘటనలు మామూలు కస్టమర్లకు జారిగినది అంటే నమ్ముతారు. ఎందుచేతనంటే వారు ప్రతి రోజు సంతకం చేయరు కదా! అందుచేత సంతకంలో తేడా అనేది జరుగవచ్చు. నిత్యం ఎన్నో సంతకాలు చేసే ఉన్నత అధికారి సంతకం బ్యాంకు రికార్డులలోని సంతకంతో సరితూగడం లేదని బ్యాంక్ చెక్కులను వెనకకు తిప్పి పంపడం సంగారెడ్డి జిల్లాలోని ఒక కార్యాలయంలో సర్వసాధారణం అయిపోయినది. చేసిన పనులకు సకాలంలో బిల్లులు అందక కాంట్రాక్టర్లు, ఇతర ఏజెన్సీలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇది చాలదన్నట్లు ఇచ్చిన చెక్కుల పైన సంతకం సరితూగడం లేదనే కారణం వలన కాంట్రాక్టర్లు ఆఫీసు నుండి బ్యాంకుకు, బ్యాంకు నుండి ఆఫీసుకు తిరుగడానికే సరిపోతుంది. కాంట్రాక్టర్ల బ్యాంకు ఖాతా వేరే చోట ఉన్నట్లైతే వారి తిప్పలు వర్ణనాతీతం. దీనితో ఇంకా కాలయాపన జరుగున్నదని పలువురు కాంట్రాక్టర్లు ఆవేధన వెలిబుచ్చుతున్నారు. ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ఆఫీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోని కాంట్రాక్టర్లకు సహాయపడాలని పలువురు కోరుతున్నారు.

## పలు కాలనీలలో పర్యవేక్షించిన కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి



బాలాపూర్, జులై 04, ప్రజాపాలన ప్రతినిధి:పరిసరాలు శుభ్రంగా ఉంటే అందరం ఆరోగ్యంగా, జబ్బుల బారిన పడకుండా ఉంటామని కార్పొరేషన్ మేయర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2వ, 3వ, 4వ,5వ డివిజన్లలో పట్టణ ప్రగతి లో భాగంగా ఆదివారం నాడు పలు కాలనీలు పర్యటించిన కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత



నరసింహారెడ్డి. అక్కడ ఉన్న కాలనీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... వినాయక హిల్స్ ఫేస్ వన్, టు, త్రీ , వెంకటేశ్వర కాలనీ, అల్మాస్గూడ కాలనీ వాసులతో పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా కాలనీలలో పరిశుభ్రం గా ఉంచుకోవడం తోపాటు చెట్లను నాటి కాలుష్యాన్ని నివారించాలనీ అని చెప్పారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే కాలనీ వాసులు అందరూ ఆరోగ్యంగా ఉండి మనలో రోగనిరోధక శక్తి తో పాటు జబ్బుల బారిన పడకుండా ఉంటామని అన్నారు. కాలనీలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డివిజన్లలో అభివృద్ధి పనులకు కమిటీ వాళ్లతో పాటు కాలనీ వాసుల ప్రజలు సైతం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ల బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట రెడ్డి, జేనీగే పద్మ ఐలయ్య యాదవ్, రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి, కార్పొరేషన్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు రామిడి శూర కర్ణ రెడ్డి తో పాటు పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 43 వ రోజు కు చేరుకున్న కొండ - అండ కార్యక్రమం





బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి నాలుగో తేదీగ్రామంలో కరోనా బాధితులకు అండగా నిలవాలనే సదుద్దేశంతో బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ ఏర్పాటు చేసిన కొండ అండ కార్యక్రమం 43 వ రోజుకు చేరుకుంది

ఈ సందర్భంగా భానోత్ కొండ మాట్లాడుతూ.

కరోనా కష్టకాలంలో వైరస్ సోకిన బాధితు%శ్రీ% ఇబ్బందులను గమనించి వారికి మూడు పూటలా ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో వారికి అండగా నిలిచి గత 43 రోజులుగా ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారుభోజనాలు పంపిణీ చేసిన వారిలో అం,తోటి ఆది, ధరావతు బాలకృష్ణ, బోడా కృష్ణ, గూగులోతు శేఖర్, బోడ అంజి తదితరులు ఉన్నారు




# 'పుష్ప' విలన్ రేంజ్ కు ఇదే సాక్ష్యం



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా క్రేజీ మూవీ పుష్ప లో విలన్ గా నటిస్తున్న ఫాహాద్ ఫాజిల్ సౌత్ లోనే కాకుండా ఉత్తరాదిన కూడా గుర్తింపు దక్కించుకున్నాడు. మలయాళంలో ఈయన స్టార్ హీరోగా దూసుకు పోతున్నాడు. ఒక వైపు హీరోగా చేస్తూనే మరో వైపు విలన్ గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసేందుకు ఈయన ఆసక్తి చూపిస్తూ ఉన్నాడు. విలక్షణ నటుడిగా పేరు దక్కించుకున్న ఫాహాద్ ఫాజిల్ మలయాళ ప్రేక్షకుల ముందుకు ఎన్నో విభిన్నమైన సినిమాలను తీసుకు వచ్చాడు. త్వరలో ఈయన మాలిక్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.మాలిక్ సినిమా ను థియేటర్ల ద్వారా విడుదల చేయాలనుకున్నా కూడా కరోనా సెకండ్ వేవ్ తో థియేటర్లు మూత పడ్డాయి. ఇప్పటి వరకు థియేటర్ల విషయమై స్పష్టత లేదు. దాంతో మాలిక్ సినిమాను మేకర్స్ అమెజాన్ ప్రైమ్ వీడియోకు అమ్మేశారు. ఆ సినిమాకు గాను అమెజాన్ వారు రూ.14 కోట్లను పెట్టినట్లుగా మలయాళ మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మలయాళం సినిమా ఇంత భారీ మొత్తంలో అమ్ముడు అవ్వడం చాలా అరుదు. మోహన్ లాల్ వంటి సూపర్ స్టార్ సినిమాలకే ఈ రేంజ్ లో ఓటీటీ బిజినెస్ అవుతుంది.మాలిక్ సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో అమెజాన్ వారు ఈ భారీ మొత్తంను పెట్టినట్లుగా చెబుతున్నారు. ఇదే సమయంలో ఫాహద్ సినిమా అనగానే ఇతర భాషల ప్రేక్షకులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. సబ్ టైటిల్స్ తో మలయాళ సినిమాను ఇతర భాషల వారు చూడటం ఈమద్య చాలా కామన్ అయ్యింది. అందుకే ఫాహద్ ఫాజిల్ మాలక్ సినిమాకు ఈ రేంజ్ లో బిజినెస్ అయ్యిందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పుష్ప సినిమా లో ఈయన నటించడం వల్ల కూడా ఖచ్చితంగా మంచి బిజినెస్ అవుతుందనే నమ్మకంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

## నిశ్చితార్థం అయ్యాక ఆ భామలిద్దరి డైలమా ఒకటే!



ఇంతకుముందు ప్రేమవివాహం చేసుకునేందుకు సిద్ధమై.. నిశ్చితార్థం అయ్యాక క్యాన్సిల్ చేసుకుంది రష్మక మందన. తనను పరిశ్రమకు పరిచయం చేసిన కన్నడ హీరో రక్షిత్ ని ప్రేమించిన రష్మిక కిరిక్ పార్టీ మూవీ తర్వాత తెలుగులో పెద్ద ఆఫర్లు అందుకుంది. ఆ క్రమంలోనే కెరీర్ ని దృష్టిలో పెట్టుకుని నిశ్చితార్థాన్ని క్యాన్సిల్ చేసుకోవడం రక్షిత్ తో విడిపోవడం అనంతరం అభిమానుల ట్రోల్స్ కి గురి కావడం వగైరా వగైరా ఎపిసోడ్స్ తెలిసినదేఇప్పుడు మెహ్రీన్ కూడా నిశ్చితార్థం అనంతరం బిష్ణోయ్ నుంచి విడిపోవడానికి కారణం సినిమా కెరీర్ పై దృష్టి సారించడమేనని తెలిసింది. పెళ్లి తర్వాతా నటించేందుకు మెహ్రీన్ ఎంతో ఆసక్తిగా ఉంది. కానీ అత్తమామల తరపున ఎవరూ దీనికి అంగీకరించలేదని తెలిసింది. బిష్ణోయ్ కుటుంబం రాజకీయంగా పలుకుబడి ఉన్న పెద్ద ఫ్యామిలీ. అందువల్ల మెహ్రీన్ స్వచ్ఛకు ఆటంకం కలిగించారని దీంతో మెహ్రీన్ తప్పని పరిస్థితుల్లో పెళ్లిని క్యాన్సిల్ చేసుకుందని ప్రచారమవుతోంది.నిజానికి నిశ్చితార్థం సందర్భంగా వధూవరుల ఫోటోషూట్లు అంతర్జాలంలో వైరల్ అయిపోయాయి. ఆ ఇద్దరూ కలిసి షికార్లు చేయడం ప్రేమను పంచుకోవడం వగైరా ఎపిసోడ్స్ అందరికీ తెలిసినదే. కానీ ఇంతలోనే మెహ్రీన్ ఆ వివాహాన్ని రద్దు చేసుకోవడం సంచలనమైంది.ఓవైపు అమీర్ ఖాన్ – కిరణ్ రావు 15 ఏళ్ల సంసార జీవనానికి ముగింపు పలికి విడాకులు తీసుకుంటుంటే మరోవైపు మెహ్రీన్ నిశ్చితార్థం రద్దు నిర్ణయం కూడా అంతకుమించి సంచలనమైంది. రష్మిక మందన తరహాలోనే కెరీర్ గురించి ఆలోచించి మెహ్రీన్ పెళ్లిని రద్దు చేసుకుంది. ఇకపోతే రష్మిక మందన కు మెహ్రీన్ కి చిన్న డిఫరెన్స్ ఏమంటే.. ఒకటి ప్రేమ వివాహం అయితే ఇంకోటి పెద్దలు కుదిర్చినది. ఈ ఇద్దరిదీ ఒక దారి అనుకుంటే.. అమలాపాల్ వీళ్లకంటే గట్సీగా నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా పెళ్లి తర్వాత నటిస్తానని అంటే విజయ్ తల్లిదండ్రులు అంగీకరించలేదని అప్పట్లో కథనాలొచ్చాయి. అందుకే విభేధాలతో అమలాపాల్ విడిపోయారు.

# దర్శకుడికి మహేష్ మూడు నెలల టైమ్



సూపర్ స్టార్ మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమా తో వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. గీత గోవిందం సినిమా తో సూపర్ హిట్ ను దక్కించుకున్న పరశురామ్ కాస్త గ్యాప్ తీసుకుని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్న అవినీతి మరియు కొందరు వ్యాపారవేత్తలు అక్రమంగా తీసుకుంటున్న రుణాలు ఎగవేత వంటి విషయాలను ఈ సినిమాలో చూపించబోతున్నట్లుగా చెబుతున్నారు. గత ఏడాది ఆరంభంలోనే ఈ సినిమా ప్రకటన వచ్చింది. కాని కరోనా కారణంగా సినిమా ఒక్క షెడ్యూల్ మాత్రమే పూర్తి అయ్యింది. సినిమాను పూర్తి చేసి వచ్చే సమ్మర్ లో విడుదల చేయాలనే పట్టుదలతో మహేష్ బాబు ఉన్నాడు.ఇప్పటికే సర్కారు వారి పాట కోసం ఎక్కువ సమయం కేటాయించడం జరిగింది. షూటింగ్ జరిగినా లేకున్నా మహేష్ బాబు సర్కారు వారి పాట సినిమా తోనే గత ఏడాదిగా నెట్టుకు వస్తున్నాడు. ఇంకా ఎక్కువ కాలం ఆ సినిమా తోనే సమయంను వృదా చేయవద్దనే ఉద్దేశ్యంతో త్రివిక్రమ్ తో సినిమాను ప్రకటించాడు. ఇప్పటికే మహేష్ బాబు త్రివిక్రమ్ ల కాంబోలో సినిమా పట్టాలు ఎక్కబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. త్రివిక్రమ్ గత ఏడాది నుండి ఖాళీగా ఉన్నాడు. కనుక వెంటనే మహేష్ బాబుతో సినిమా మొదలు పెట్టాలని ఆయన కోరుకుంటున్నాడు. అందుకే మహేష్ బాబు సర్కారు వారి పాట ను వెంటనే పూర్తి చేయాలని భావిస్తున్నాడట.మీడియా సర్కిల్స్ ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా చిత్రీకరణకు మరో మూడు నెలల సమయంను మహేష్ బాబు పెట్టాడని తెలుస్తోంది. మహేష్ బాబు మరియు పరశురామ్ ల కాంబోలో రూపొందుతున్న సర్కారు వారి పాట షూటింగ్ పునః ప్రారంభంకు జులై 15 నుండి ముహూర్తం ఖరారు చేశారు. సినిమా ను సెప్టెంబర్ వరకు ముగించి త్రివిక్రమ్ సినిమా తో మహేష్ బాబు బిజీ అవ్వాలని భావిస్తున్నాడట. అందుకే మూడు నెలల్లో సర్కారు వారి పాట పూర్తి చేయాలని దర్శకుడు పరశురామ్ ను మహేష్ బాబు ఆదేశించాట. దాంతో పరశురామ్ షూటింగ్ ను స్పీడ్ గా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాడు. కరోనా సహకరిస్తే సెప్టెంబర్ చివరి వరకు సినిమాను ముగించేసేలా ప్లాన్ చేస్తున్నారు. కాస్త అటు ఇటు అయితే అక్టోబర్ లో ఖచ్చితంగా సర్కారు వారి పాటకు గుమ్మడి కాయ కొట్టబోతున్నారట.

# కాజల్ ముందు పెద్ద ఛాలెంజ్ ఉంచిన ప్రవీణ్ సత్తార్



నాగార్జున గత చిత్రం వైల్డ్ డాగ్ కు కమర్షియల్ గా నిరాశ మిగిలిన విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రేక్షకులు కూడా చూసిన వారు అభినందించారు. నాగార్జున ఈ వయసులో కూడా ఇలాంటి పాత్రలను చేసేందుకు కమిట్ అవ్వడం నిజంగా అభినందనీయం అంటూ పలువురు కామెంట్స్ చేశారు. వైల్డ్ డాగ్ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా నాగార్జున మరో యాక్షన్ స్పై థ్రిల్లర్ ను చేసేందుకు సిద్దం అయ్యాడు. ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో నాగార్జున ఎక్స్ రా ఏజెంట్ గా కనిపిస్తాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ సినిమాలో కాజల్ కీలక పాత్రలో కనిపించబోతుంది.ఈ సినిమాలో కాజల్ పాత్ర హీరో నాగార్జున పాత్రకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. గత కొన్ని రోజులుగా కాజల్ ను దర్శకుడు ప్రవీణ్ సత్తార్ రా ఏజెంట్ గా చూపించబోతున్నాడు అంటూ వార్తలు వచ్చాయి. ఉగ్రవాదుల మద్యలో ఉంటు వారి సమాచారంను ఇండియాకు చేరవేసే పాత్రను ఆమె చేయబోతుందట. యాక్షన్ సన్నివేశాలతో పాటు అత్యంత కఠినమైన పరిస్థితుల్లో ఆమె చేయాల్సి ఉంటుందట. ఈ సినిమా కోసం ఆమె చాలా ఆసక్తిగా ఎదురు చూస్తుందట. ఇటీవలే ఒక చిట్ చాట్ లో ఆమె ఈ సినిమా ఒక విభిన్నమైన అనుభవం అంటూ వ్యాఖ్యలు చేసింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో కాజల్ రా ఏజెంట్ గా శత్రు దేశంలో పని చేస్తుంది. అక్కడ ఆమె ఒక వేశ్యగా వ్యవహరిస్తుందట. ఉగ్రవాదుల కు సన్నిహితంగా ఉంటూనే వారిని మట్టుపెట్టేందుకు ఇండియన్ ఆర్మీకి సహకరించే డేరింగ్ అండ్ డాషింగ్ ఆఫీసర్ గా కనిపించబోతున్నట్లుగా చెబుతున్నారు. లేడీ రా ఏజెంట్ గా నటించడం అంటే మామూలు విషయం కాదు. నటన పరంగానే కాకుండా ఫిజిక్ పరంగా కూడా కాజల్ ఈ సినిమా తో ఆకట్టుకుంటుందనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు చేసిన సినిమాలతో పోల్చితే ఈ సినిమా కోసం కాజల్ కాస్త ఎక్కువగానే కష్టపడుతున్నట్లుగా చెబుతున్నారు. కాజల్ ముందు ఉన్న ఈ ఛాలెంజింగ్ రోల్ ను ఎంత సమర్ధవంతంగా చేస్తుందో చూడాలి.

# ప్రభాస్ మూడు సినిమాలు ఒకేసారి..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న మూడు సినిమాలు సెట్స్ పై ఉన్నాయి. రాధే శ్యామ్ సినిమా షూటింగ్ ముగింపు దశలో ఉండగా సలార్ మరియు ఆదిపురుష్ సినిమాలు కొంత మేరకు షూటింగ్ జరుపుకున్నాయి. కరోనా సెకండ్ వేవ్ కారణంగా మూడు సినిమాల షూటింగ్స్ ఆగిపోయాయి. ఎట్టకేలకు ఇండస్ట్రీలో అన్ని సినిమాల షూటింగ్ లు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రభాస్ కూడా ఒకదాని తర్వాత ఒకటి అన్నట్లుగా మూడు సినిమాల షూటింగ్ లకు హాజరు కాబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒక వైపు రాధే శ్యామ్ సినిమా షూటింగ్ లో ప్రభాస్ పాల్గొంటూ ఉండగా మరో వైపు ఆదిపురుష్ సినిమా షూటింగ్ కూడా జరుగుతుంది. అయితే ఆదిపురుష్ ప్రస్తుత షెడ్యూల్ లో ప్రభాస్ పాల్గొనడం లేదు.ప్రభాస్ రాధేశ్యామ్ ను ముగించే పనిలో ఉండగానే ఆదిపురుష్ ను మొదలు పెట్టినట్లుగా దర్శకుడు ఓమ్ రౌత్ క్లారిటీ ఇచ్చాడు. ఇప్పటికే ఆదిపురుష్ సినిమా కీలక షెడ్యూల్ నిర్వహించిన దర్శకుడు తాజాగా ప్రభాస్ లేకుండా ఇతర కీలక నటీ నటులతో షెడ్యూల్ కంటిన్యూ చేస్తున్నాడు. వారం పది రోజుల్లో రాధే శ్యామ్ సినిమా షూటింగ్ పూర్తి అవ్వబోతుంది. ఆ వెంటనే ఆదిపురుష్ షూటింగ్ లో జాయిన్ అవుతాడని సమాచారం అందుతోంది. మరో వైపు సలార్ సినిమా షూటింగ్ ను కూడా పునః ప్రారంభించేందుకు ప్రశాంత్ నీలు ఏర్పాట్లు చేస్తున్నారు. వారం పది రోజుల్లో ఆ సినిమా కూడా షూటింగ్ పునః ప్రారంభం అవ్వబోతుందని.. ప్రభాస్ లేకుండా మొదట కొన్ని రోజుల షూట్ చేసి ఆ తర్వాత ప్రభాస్ పై యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు గాను ప్రశాంత్ నీల్ షెడ్యూల్ ను ప్లాన్ చేశాడని సమాచారం అందుతోంది. ఈ నెలలోనే ప్రభాస్ మూడు సినిమాల షూటింగ్స్ జరుగబోతున్నాయి. అందులో రాధే శ్యామ్ కు గుమ్మడికాయ కొట్ట బోతున్నారు. ఇక మిగిలిన రెండు సినిమాల షూటింగ్స్ కూడా ఈ ఏడాది చివరి వరకు పూర్తి అయ్యేలా ప్లాన్ చేశారు. ఈ మూడు సినిమాలు కూడా భారీ బడ్జెట్ తో వందల కోట్ల అంచనాలతో బరిలోకి దిగబోతున్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే రాధే శ్యామ్ సినిమాను ఈ ఏడాదిలోనే విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇక సలార్ సినిమా ను వచ్చే సంక్రాంతికి ఆదిపురుష్ ను వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయాలనుకుంటున్నారు. ఇప్పటికే విడుదల తేదీలు కూడా ఖరారు చేశారు. కాని కరోనా వల్ల షూటింగ్ లు ఆలస్యం అవుతున్న కారణంగా విడుదల తేదీల్లో మార్పులు వస్తాయేమో అంటున్నారు.బాహుబలి మరియు సాహో ల తర్వాత ప్రభాస్ మార్కెట్ రేంజ్ పెరిగి పోయింది. అందుకే ఆయన మార్కెట్ కు తగ్గట్లుగానే భారీ బడ్జెట్ తో అద్భుతమైన విజువల్ వండర్స్ గా ఈయన దర్శకులు రాధే శ్యామ్.. సలార్ మరియు ఆదిపురుష్ లను తెరకెక్కిస్తున్నారు. ఇది మాత్రమే కాకుండా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమా కూడా భారీ అంచనాలను మోసుకు రాబోతుంది. ఆ సినిమా ఏకంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ను కలిగి ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే ఏడాది పట్టాలెక్కబోతున్న ఆ సినిమా 2023 కు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989